ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మే 15, 2026 | సంపుటి - 22 | సంచిక 226 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## చారిత్రక పరిశోధన ఆధారిత నవలలు రావాలి

వర్దెల్లి వెంకటేశ్వర్లు 'కొండమల్లు' నవల నూతన ఎడిషన్‌ను కేటీఆర్‌కు అందజేసిన ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, కోణతం దిలీప్, జర్నలిస్టు సంఘం నాయకుడు ఆస్కాని మారుతిసాగర్, జర్నలిస్టు తిరుపతి నాయక్

వివరాలు 2లో..

## చక్కెర ఎగుమతులపై నిషేధం

- కేంద్రం కీలక నిర్ణయం
- విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఉత్తర్వులు

2



**న్యూఢిల్లీ (నినాదం):** పంచదార ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎగుమతులను తక్షణం నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దేశీయంగా చక్కెర ధరలు పెరగకుండా, సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు..
- రామన్నపేట క్లస్టర్ ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, మే14 (నినాదం):** పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నుంచి.. ఆడబిడ్డల ఉచిత ప్రయాణం వరకు ప్రతి హామీని నెరవేరుస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం కార్పొరేషన్ 1, 59, 60 డివిజన్ల ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించి మాట్లాడారు.

వివరాలు 12

## వారానికి ఒకసారి వెహికిల్ హాలిడే ప్రతిపాదన

- వర్క్‌ఫ్రమ్‌పైనా మావేశంలో సుదీర్ఘ చర్చ
- పొదుపు మంత్రం కేబినేట్‌లో చర్చ
- మంత్రులు సైకిళ్లపై సచివాలయానికి రావాలని సూచన
- ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయం

వివరాలు 2లో..



## పీఎంజే జ్యువెలరీ దోపిడీ గుట్టురట్టు

- అంతర్‌రాష్ట్ర గ్యాంగ్‌కు చెందిన ముగ్గురు అరెస్ట్
- మిగిలిన నిందితుల కోసం గాలింపు
- దోపిడీకి మాస్టర్‌మైండ్ బీహార్ జైలులో ఉన్న సుబోధ్ సింగ్
- 13 మంది నిందితులను గుర్తించిన పోలీసులు రూ.51 వేల నగదు, ఫోన్లు, నకిలీ ఆధార్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం



**కరీంనగర్, మే 14(నినాదం):** కరీంనగర్ నగరంలోని పీఎంజే జ్యువెలరీ షాప్‌లో జరిగిన భారీ దోపిడీ కేసును కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో అంతర్‌రాష్ట్ర దోపిడీ ముఠాకు చెందిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, మరికొందరిని గుర్తించినట్లు నగర పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం కమీషనరేట్ లో గురువారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వెల్లడించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, మే 3న కరీంనగర్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీఎంజే జ్యువెలరీ షాప్‌లో జరిగిన దోపిడీలో రూ.82 లక్షలకు పైగా విలువైన బంగారు, వజ్రాభరణాలు దోచుకెళ్లారు. ఘటనలో షాప్ సిబ్బందిపై

తరువాయి 2లో..

## మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్

## నీట్ యూజీ 2026 రద్దు.. బీజేపీ సర్కార్ ఫెయిల్

- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం

నీట్`యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు.



**హైదరాబాద్,మే14(నినాదం):** నీట్ రద్దుతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని సీఎం అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత

తరువాయి 2లో..

## కేరళ సీఎంగా విడి సతీశన్

- ఉత్కంఠకు తెరదించిన కాంగ్రెస్
- పదిరోజుల కసరత్తు అనంతరం ప్రకటన



వివరాలు 2

## మరోమారు తెరపైకి ఫార్ములా కేస్

- కెటిఆర్ తదితరులకు ఎసిబి నోటీసులు
- జూలై 31న విచారణకు రావాలని ఆదేశాలు



వివరాలు 2

## ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్

### నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్,మే14(నినాదం):** ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు ఈ నెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయ హెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీలో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు విడుదల చేశారు. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి అన్నారు.

తరువాయి 2లో..

## చైనా, అమెరికాలు కలిసి అద్భుత భవిష్యత్‌కు అడుగులు

- ప్రపంచం దృష్టంతా మా రెండు దేశాలపైనే
- జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు
- తనకు మంచి స్నేహితుడని అంటూ పొగడ్తలు
- ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సు

'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసి కట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి' అని ట్రంప్ అన్నారు.

2

**బీజింగ్,మే14(నినాదం):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు.



## మధ్యంతర బెయిల్‌పై నేడు తీర్పు

- బండి భగీరథ్ కేసులో హైకోర్టులో విచారణ
- ముందుస్తు బెయిల్‌పై విచారణ వారం రోజులు వాయిదా

**హైదరాబాద్, నినాదం:** బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను హైకోర్టు వెకేషన్ బెంచ్ వారం రోజులకు వాయిదా వేసింది. నిందితుడు బండి సాయి భగీరథ్ తరపు న్యాయవాది హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు విచారణ వారం రోజులు వాయిదా వేసింది.

తరువాయి 2లో..

## ఢిల్లీలో మరో నిర్భయ ఘటన

### వివాహితపై డ్రైవర్, కండక్టర్ అత్యాచారం



**న్యూఢిల్లీ, నినాదం:** రాజధాని ఢిల్లీ మరోమారు నిర్భయ లాంటి ఘటన చోటుచేసుకుంది. తాజాగా షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బస్సు డ్రైవర్, కండక్టర్ తనపై అత్యాచారం చేశారని ఒక వివాహిత ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నగరంలోని రాణీబాగ్ ప్రాంతంలో సోమవారం రాత్రి ఈ దారుణం జరిగింది.

తరువాయి 2లో..

## చివరిగింజ వరకు కొంటాం

- రైతులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన



**ఖమ్మం,మే14(నినాదం):** రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు.

తరువాయి 2లో..

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

- తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
- మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి
- వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు
- హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు



**హైదరాబాద్,మే14(నినాదం):** మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్‌ను గని క్వారీ నుండి

తరువాయి 2లో..

## ధాన్యం సేకరణలో ఇన్ని ఇబ్బందులా

- గతంలో లేని సమస్యలు ఇప్పుడే ఎందుకు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల

వివరాలు 2

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్

### జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన

**న్యూఢిల్లీ, నినాదం:** దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్,

తరువాయి 2లో..

# పీఎంజే జ్యువెలరీ దోపిడీ గుట్టురట్టు

కాల్పులు జరపడంతో నలుగురు గాయపడ్డారు.ఈ దోపిడీకి బీహార్ జైలులో ఉన్న "గోల్డెన్ థీఫ్" సుభోద్ సింగ్ మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించినట్లు విచారణలో తేలిందని . ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్‌ను మే 13న వెలిచాల క్రాస్ రోడ్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు రవీష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పట్టుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై కరీంనగర్‌కు తీసుకొచ్చారు.విచారణలో ఈ ముఠా బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో జ్యువెలరీ దుకాణాలు, బ్యాంకులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు చేస్తున్నట్లు బయటపడింది. నకిలీ ఆధార్ కార్డులు, తప్పుడు పేర్లు, నకిలీ వాహన నంబర్ ప్లేట్లు, ప్రత్యేక సిమ్ కార్డులు ఉపయోగిస్తూ ముందస్తు రేకీ నిర్వహించడం వీరి ప్రధాన వ్యూహంగా పోలీసులు గుర్తించారు.నిందితులు రెండు నెలల క్రితమే తెలంగాణకు వచ్చి ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లో రేకీ నిర్వహించారు. అనంతరం కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలరీ షాప్‌ను లక్ష్యంగా ఎంచుకుని ధర్మపురి లోని ఓ అతిథి గృహంలో బస చేశారు. దోపిడీ రోజున రెండు బైక్‌లపై వచ్చి షాప్‌లోకి ప్రవేశించి సిబ్బందిని తుపాకులతో బెదిరించి నగలు దోచుకున్నారు. సిబ్బంది ప్రతిఘటించడంతో కాల్పులకు తెగబడ్డారు. దోపిడీ అనంతరం నిందితులు ముందుగా సిద్ధం చేసుకున్న మార్గాల్లో పరారయ్యారు. కొందరు గోదావరి నది దాటి రైలులో పారిపోగా, మరికొందరు అడవి ప్రాంతంలో మరో వాహనానికి నగల సంచిని అప్పగించి బీహార్‌కు చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు.సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా దృశ్యాలు, అంతర్‌రాష్ట్ర సమన్వయంతో ఇప్పటివరకు 13 మంది నిందితులను పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసిన వారి వద్ద నుంచి రూ.51 వేల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, రెండు సిమ్ కార్డులు, నకిలీ ఆధార్ కార్డు స్వాధీనం చేసుకున్నారు.ప్రస్తుతం పరారీలో ఉన్న గ్యాంగ్ లీడర్ సుభోద్ సింగ్‌తో పాటు మిగిలిన నిందితుల కోసం ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి. ఈ సందర్భంగా పోలీసులు జ్యువెలరీ దుకాణాలు, బ్యాంకులు, లాడ్జిలు, అతిథి గృహాల యజమానులు నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే అత్యవసర అలారం వ్యవస్థలు, భద్రతా సిబ్బంది, గుర్తింపు ధృవీకరణ వంటి భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశం లో ఏసీపీ లు వెంకటస్వామి, వెంకటరమణ, విజయసారధి, సీఐ లు, సుజన్ రెడ్డి, కోటేష్, సరిలాల్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా, అమెరికాలు కలిసి అద్భుత భవిష్యత్‌కు అడుగులు



జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు. ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా`యఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

## చక్కెర ఎగుమతులపై నిషేధం

వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. ముడి, తెల్ల, శుద్ధి చేసిన చక్కెరలకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు లేదా తదుపరి ఆదేశాలు జారీ అయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వులకు ముందే లోడింగ్ ప్రారంభమైనా, చక్కెర నిల్వలను కస్టమ్స్‌కు అప్పగించినా వాటి ఎగుమతులకు అనుమతిస్తామని వెల్లడించింది. కాగా.. ఇప్పటికే కుదిరిన ఒప్పందాల ప్రకారం ఐరోపా, అమెరికాకు ఈ ఎగుమతుల నిషేధం వర్తించదని ప్రభుత్వం పేర్కొంది.

## ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్

ఈసారి ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు పొందే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీ సీపీగెట్ ద్వారా ఉండదని, వాటిని దోస్త్‌లో చేర్చినట్లు తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేందర్ మాట్లాడుతూ మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆలస్య రుసుం లేకుండా జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 వేల ఆలస్య రుసుంతో 18 వరకు అవకాశం ఉంటుంది. జులై తొలివారంలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతుల ప్రారంభం. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలతో 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం జీవో జారీచేసినా.. ఇంకా ఏ వర్సిటీ ఎన్ని ఖాళీలను భర్తీ చేసుకోవాలన్నది స్పష్టత ఇవ్వలేదని ప్రతాప్‌రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తగినంత మంది ఆచార్యులు లేకపోవడం వల్ల పరిశోధన కొంత తగ్గిందన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నియామకాల్లో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని తెలిపారు.

## ఢిల్లీలో మరో నిర్భయ ఘటన

**వివాహితపై డ్రైవర్, కండక్టర్ అత్యాచారం**

బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మంగోల్‌పురిలోని ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. పీతమ్‌పురాలో నివసిస్తున్నారు. ఆమెకు ముగ్గురు పిల్లలు. కాగా, సోమవారం రాత్రి విధులు ముగించుకున్న ఆమె తిరిగివస్తుండగా సరస్వతీ విహార్ వద్ద ఒక స్లీపర్ బస్సు వచ్చి ఆగింది. బస్సు డోర్ వద్ద నిలబడి ఉన్న వ్యక్తి మొదట బాధితురాలిని టైమ్ అడిగి ఆ తరువాత బలవంతంగా బస్సులోకి ఎక్కించాడు. ఆ తరువాత బస్సును నాంగ్లోయి ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడి నిందితులు అఘాయిత్యానికి ఒడిగట్టారు. బాధితురాలికి వైద్య పరీక్షల అనంతరం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. కేసుపై దర్యాప్తు ప్రారంభించారు.

## మరోమారు తెరపైకి ఫార్ములా కేస్

హైదరాబాద్:
తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా`ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు కీలక అధికారులకు ఏసీబీ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. జులై 31వ తేదీన విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ`కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆయనతో పాటు ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3 హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్‌రావుకు సమన్లు జారీ అయ్యాయి. జులై 31న విచారణకు రావాలని కోర్టు ఆదేశించింది. 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ`కార్ రేసు కేసులో నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు మళ్లించినట్లు ఏసీబీ అభియోగపత్రంలో పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలతో సహా ఎఫ్ఈఓ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించింది. ఫార్ములా`ఈ కారు రేసు నిర్వహణలో జరిగిన అక్రమాలపై ఏసీబీ ఇప్పటికే లోతైన దర్యాప్తు జరిపి అభియోగపత్రాన్ని దాఖలు చేసింది. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా మాజీ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ పేర్కొంది. వీరితో పాటు ఏ4గా స్పోర్ట్స్ కన్‌స్టలెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావు, ఏ5గా ఎఫ్ఈఓ సంస్థపై కేసులు నమోదయ్యాయి. 2023లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా`ఈ రేసు కోసం నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థకు నిధులు మళ్లించారన్నదే ప్రధాన అభియోగం. హెచ్ఎండీఏ ఖాతా నుంచి సుమారు 55 కోట్ల రూపాయలను ఎఫ్ఈఓ సంస్థకు బదిలీ చేసినట్లు ఏసీబీ ప్రాథమికంగా గుర్తించింది. ముందస్తు అనుమతులు లేకుండానే ఇంత భారీ మొత్తాన్ని విదేశీ సంస్థకు ఎలా చెల్లించారన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.ఇప్పటికే ఈ కేసులో కేటీఆర్, అరవింద్ కుమార్ సహా పలువురు ప్రతినిధులను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు.

# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం



ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, □డైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ □డైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ □డైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత □డైవింగ్ శిక్షణను అందించింది. Tక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పని చేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేవి కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖామాత్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ల ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను నిర్వహిస్తున్నారని, అలాగే ఇతర విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్

సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా`నగర్ హవేలి` దమన్`దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మ□డో దశ 'సర' పక్రియ నిర్వహించనున్నారు. కాగా, 'సర' మ□డో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది. మే 30 నుంచి అక్టోబర్ 14 వరకు 'సర' మ□డో దశ పక్రియ జరుగుతుందని పేర్కొంది. జూలై 5 నుంచి అక్టోబర్ 21 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాల ప్రచురణ కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.

## ధాన్యం సేకరణలో ఇన్ని ఇబ్బందులా

పెద్దపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలన వల్ల రాష్ట్రంలోని రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో గతంలో లేని ఇబ్బందులు ఇప్పుడే ఎందుకని ప్రశ్నించారు. పెగడపల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆరఎస్ ప్రభుత్వంలో లేని ఇబ్బందులు రేవంత్ పాలనలో ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ యకత్వంలో నీళ్లు, 24 గంటల కరెంట్, పంట పెట్టుబడి, ఎరువులు సకాలంలో అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాక అంతా ఆగిపోయిందని విమర్శించారు. ప్రభుత్వం సక్రమంగా, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం పంట కళ్లాల్లోనే కుప్పల, తెప్పలుగా పోసి ఉంటున్నాయని, వర్షాల భయంతో రైతులు అరచేతుల్లో ప్రాణం పెట్టుకుని లారీల కోసం ఎదురుచూపు చూస్తున్నారని తెలిపారు. అంతేగాక బస్తాకు 3.2 కేజీ కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ మంత్రి, కలెక్టర్, కాంగ్రెస్ నాయకులకు రైతుల పట్ల పట్టింపు లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల్లో రైతు డిక్లరేషన్ పేరుతో 36 హావి□లు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆయన గుర్తు చేశారు .

## చివరిగింజ వరకు కొంటాం

యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీ చేశారు.

## పొదుపు మంత్రంపై మహా సిఎం వినూత్న ప్రయోగం

**రాయల్ ఎన్‌ఫీల్డ్‌పై విధాన సభకు పయనం**

ముంబై : పశ్చిమాసియా సంక్షోభంతో ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు మంత్రం పాటిస్తున్న సంగతి తెలిసిందే. పెట్రోల్, గ్యాస్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ఇటీవల భారతదేశ ప్రజలకు ప్రధాని పిలుపునిచ్చారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాలు మోదీ పిలుపును ఆహ్వానించాయి. ఈ మేరకు ముఖ్యమంత్రులు, మంత్రులు తమ కాన్వాయ్‌ల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఒక అడుగు ముందుకేసి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన కార్ల కాన్వాయ్‌కి బదులుగా ద్విచక్రవాహనాలను ఎంచుకున్నారు. గురువారం మహారాష్ట్ర శాసన మండలికి కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ద్విచక్రవాహనంపై బయలుదేరారు. తన అధికారిక నివాసం నుంచి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై విధాన భవన్‌కు వెళ్లారు. సీఎంతో పాటు మంత్రి ఆశిష్ షెలార్, భద్రతా సిబ్బంది కూడా ద్విచక్రవాహనాలపై శాసన మండలికి చేరుకున్నారు.

## కేరళ సిఎం అభ్యర్థి సతీషన్‌కు రేవంత్ అభినందనలు

**ఆయనకు పదవి దక్కడం సముచిత గుర్తింపు అని వెల్లడి**

హైదరాబాద్ : కేరళం ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేరళం ప్రజలకు దశాబ్దాలుగా సేవ చేస్తూ... విలువలతో కూడిన రాజకీయాలు చేసే సతీశన్‌కు ఈ పదవి రావడం సముచిత గుర్తింపు అని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, అక్షరాస్యతలో కేరళం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సతీశన్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేరళ సిఎంగా సతీశన్

తిరువనంతపురం, నినాదం:
కేరళ సీఎం పోస్టుపై ఉత్కంఠ వీడింది. ఆ రాష్ట్ర□నికి తదుపరి సీఎంగా వీడీ సతీశన్ ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ పదవి కోసం కె.సి.వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైంది. చివరకు సతీశన్‌నే ముఖ్యమంత్రి పదవి వరించింది. గత నెలలో జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించింది. మొత్తం 140 స్థానాల్లో పోటీపడిన ఈ కూటమి 102 చోట్ల విజయం సాధించింది. అయితే ముఖ్యమంత్రి పదవికి పోటీ ఎక్కువగా ఉండటంతో సతీశన్ ఎంపికకు అధిష్ఠానం పది రోజుల సమయం తీసుకోవడం గమనార్హం. కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. మంచి వక్తగానూ గుర్తింపు వచ్చింది. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. పాలనాపరంగా ఎలాంటి అనుభవం లేని సతీశన్‌ను ప్రతిపక్ష నేతగా నియమిస్తూ తీసుకున్న నిర్ణయంపై అప్పట్లో పలువురు అనుమానం వ్యక్తంచేశారు. కానీ ఎల్‌డీఎఫ్‌ను ఎదుర్కొనే నేతగా తనను తాను నిరూపించుకున్నారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరాజయాలతో సతమతమవుతుంటే.. రాష్ట్రంలో మాత్రం హస్తం పార్టీ శ్రేణుల్లో ఆయన ఉత్సాహం నింపారని రాజకీయ విమర్శకులే అంగీకరించిన సందర్భాలున్నాయి. ఎన్నికల వేళ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించిన.. విజయన్ కు ప్రధాన పోటీదారుగా తనను తాను నిరూపించుకున్నారు. క్షేత్రస్థాయిలోకి బలంగా చొచ్చుకెళ్లారు. అందుకే సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఇదే విషయం వెల్లడైంది. పార్టీ ఎమ్మెల్యేల్లో అత్యధికులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ నాయకత్వం వైపు మొగ్గు చూపగా, ప్రజల్లో మటుకు సతీశన్ పేరు ఎక్కువగా వినిపించింది. దాంతో ప్రజాభిప్రాయం వైపే మొగ్గు చూపిన అధిష్ఠానం చివరకు ఆయన్నే సీఎం పదవికి ఎంపిక చేయాల్సివచ్చింది.





## చారిత్రక పరిశోధన ఆధారిత నవలలు రావాలి

**హైదరాబాద్, మే14(నినాదం):**

సుసంపన్నమైన చరిత్ర కలిగిన తెలంగాణలో చారిత్రక, సామాజిక అంశాలను కొత్త దృష్టితో స్పృశించే నవలలు, ఆవిష్కరణలు మరిన్ని రావాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు. చెంచుల జీవనం, సంస్కృతిని ప్రతిబింబించేలా నవలను రాయటం అభినందనీయమని, ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరి గురించి చెప్పాలో.. ఎవరి గొంతుకై నినదించాలో.. రచయిత సరిగ్గా దాన్ని అందుకున్నారని కేటీఆర్ కొనియాడారు. గురువారం నందినగర్ లోని తన నివాసంలో ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, కోణతం దిలీప్, జర్నలిస్టు సంఘం నాయకుడు ఆస్కాని మారుతిసాగర్, జర్నలిస్టు తిరుపతి నాయక్ తదితరులు కలిసి రచయిత వర్దెల్లి వెంకటేశ్వర్లు 'కొండమల్లు' నవల నూతన ఎడిషన్‌ను కేటీఆర్‌కు అందజేశారు. తమ రాజధానిని విస్తరించుకునే ప్రయత్నంలో బ్రహ్మనాయుడు సైన్యం చెంచు నివాసాలపై దాడి చేయడాన్ని ఎదురించే ఈ కథ, చెంచు నాయకుడైన బయ్యన్న చుట్టూ తిరుగుతుంది. అధికార బలం, సైనిక బలగంతో ఉన్న బ్రహ్మనాయుడుతో నేరుగా తలపడలేక తన ప్రతీకార యాత్రలో భాగంగా "కారుకోడి" అనే ఒక ప్రత్యేక జాతి కోడిపుంజును పట్టుకుని, దానిని "కొండమల్లు"గా మారుస్తాడు. 800 ఏళ్ల పురాతన పలనాటీ సీమ చరిత్ర, చెంచుల సామాజిక అంశాలపై జరిపిన పరిశోధన ఆధారంగా ఒక నూతన దృక్కోణంతో రచించిన నవల ఇతివృత్తాన్ని గురించి ప్రజాకవి గోరటి వెంకన్న కేటీఆర్‌కు వివరించారు. తెలంగాణలోని నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, గుంటూరు, కర్నూల్, ప్రకాశం జిల్లాల్లో విస్తరించి ఉన్న నల్లమల అడవి, చెంచుల జీవితం, సంస్కృతి, వారి ప్రస్తుత అవసరాల గురించి కూడా కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ నేపథ్యం ఉన్న చారిత్రక అంశాల మీద పరిశోధించి నవల రాయాలని ఈ సందర్భంగా కేటీఆర్ సూచించారు. ఏడాది జనవరి మాసంలో కొండమల్లు నవలను బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించారు. 5 నెలల కాలంలోనే 500 కాపీలు అమ్ముడు పోయాయి. దీంతో ప్రచురణ సంస్థ బోధి ఫౌండేషన్ కొత్త లుక్‌తో మరో ఎడిషన్ తీసుకువచ్చింది.

## బండి భగీరత్ కేసులో మధ్యంతర బెయిల్‌పై నేడు తీర్పు

భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారానికి వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది. భగీరథ్ తరపున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ వి□డియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరపు న్యాయవాది కోరడంతో, కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా, ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి. బండి సాయి భగీరథ్ ఇంటరిమ్ ప్రొటెక్షన్ (మధ్యంతర రక్షణ)పై విచారణను వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు తెలిపింది.బాలికపై లైంగిక దాడి, ఇతర నేరారోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. బండి సాయి భగీరథ్ కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం కరీంనగర్‌కు వెళ్లి, విచారణ నిమిత్తం భగీరథ్‌ను వెంట తీసుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని అతడి మేనమామ వంశీకృష్ణకు నోటీసులు కూడా అందజేశారు. అయితే బుధవారం మధ్యాహ్నం విచారణకు పోలీసులు సిద్ధంగా ఉన్నా నిందితుడు మాత్రం హాజరుకాకుండా డుమ్మాకొట్టాడు. పైగా వ్యక్తిగత కారణాలతో తాను ఈ రోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని, పూర్తి ఆధారాలతో ఈ నెల 15న హాజరై పోలీసులకు సహకరిస్తానని, రెండు రోజుల గడువు ఇవ్వాలంటూ పోలీసులకు పంపిన ఈ`మెయిల్‌లో పేర్కొన్నాడు. ఇప్పుడు హైకోర్టు బెయిల్ పిటిషన్పై విచారణ వాయిదా వేయడంతో 15న విచారణకు హాజరవుతాడా లేదా అన్న అనుమానం ఉంది.

## మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్

భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీ గల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో□ ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్`య□జీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి`నెట్ (9 లక్షలు), సిఎసఐఆర్`నెట్, నీట్`పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు.

# పొదుపు మంత్రంపై కేబినెట్‌లో చర్చ

వారానికి ఓ సారి వెహికిల్ హాలిడే ప్రతిపాదన

వర్క్ ఫ్రమ్‌పైనా మావేశంలో సుదీర్ఘ చర్చ

మంత్రులు సైకిళ్లపై సచివాలయానికి రావాలని సూచన

ప్రజలకు అవహ్యాన కల్పించాలని నిర్ణయం

**అమరావతి, మే14(నినాదం)** :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించిన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించినట్లు సమాచారం. సూర్యఘర్, పీఎం కుసుంను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని సూచించారు. అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ మీద రావాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షోభ నిర్వహణ అందరికీ రావాలని సూచించారు. సంక్షోభాన్ని మేనేజ్ చేయడం అందరు తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులకు బాధ్యత ఉంటుందని తెలిపారు. దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్



లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని తెలిపారు. ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. పొదుపు చర్యలని మనం ఒకేసారి ప్రజలకు చెబితే ఇబ్బంది పడతారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నిదానంగా వెళ్దామని పవన్ కల్యాణ్ సూచించారు. రెండు రోజుల పాటు మనం ప్రజలకు అన్ని పొదుపు చర్యలు వివరిద్దామని సీఎం అన్నారు. అలానే చేద్దామని మిగతా మంత్రులు చెప్పారు. వర్క్ ఫ్రం హోం, కార్ పూలింగ్ పాటించాలని సీఎం సూచించారు. ఆయా శాఖల్లో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కార్యదర్శులు నివేదిక ఇవ్వాలని కోరారు. ఒక కేబినెట్ సబ్‌కమిటీని నియమిస్తే బాగుంటుందని వివరించారు. ముందుగా ప్రజలకు అన్ని విషయాలు విడమర్చి చెబుదామని మంత్రులు ప్రస్తావించారు. ప్రజలకు అవగాహన కలిగించిన తర్వాత మనం ఒక నిర్ణయం తీసుకుందామని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు.కాగా, మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సమయానికి రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా సమావేశం ఉందని చెప్పిన రాకపోతే ఎలా అని సీరియస్ అయ్యారు. సీరియస్‌నెస్ లేకపోతే ఎలా అని మందలించారు. ఈ భేటీకి సమయానికి రానివాళ్ల పేర్లు రాసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు ఎయిర్‌పోర్ట్ పీపీపీ మోడ్‌లో అభివృద్ధిపై చర్చించారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఓ÷ూఓఇలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మాట్లాడారు. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చారు. పంప్డ్ స్టోరేజీ, బయో గ్యాస్ యూనిట్లకు అనుమతి ఇచ్చారు. శుద్ధ ఇంధనం రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందాన్ని నియమించాలని మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు
# తక్షణ న్యాయం

ముగ్గురు సభ్యులతో కమిటీకి సిఎం ఆమోదం

**అమరావతి, మే14 (నినాదం)** : అగ్రిగోల్డ్ బాధితులకు ఆరునెలల్లో న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సీఎం అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. కీలక అంశాలపై మంత్రు లతో సీఎం చర్చించారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడానికి సంబంధించి ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని సీఎం ఆదేశించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 19 లక్షల మంది బాధితులు ఉన్నారని తెలిపారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 11 లక్షల మంది బాధితులు ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో బాధితుల సొమ్ము తిన్న వారిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లోని కొంత మంది అధికారులు ఉన్నారని వెల్లడించారు. అందువల్లే ఈ కేసుపై ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ఆదేశించారు. అగ్రిగోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి మోసపో యిన వారందరికీ తప్పనిసరిగా న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
NARAYANAPURAM
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
14.08.2026 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, D No 5-181,
Beside Krishna Temple, Narayanapuram,
West Godavari District,
Andhra Pradesh State, Pin - 534406.
Ph: 9949821767.
Email: mgnar2863@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, మే14 (నినాదం)** : 2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వివిధ శాఖలపై గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఓన్ రెవెన్యూస్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే... 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ.33,679 కోట్లు, గనుల శాఖ నుంచి రూ. 10,300 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం వృద్ధి నమోదైందని సీఎం వివరించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని వెల్లడించారు. గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వ శాఖలు చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల అధికారులు హాజరయ్యారు.

# ట్రాన్స్‌జెండర్స్‌కు అండ

వారు అత్మగౌరవంతో బతికేలా చర్యలు : మంత్రి డోలా

**అమరావతి,మే14(నినాదం)** :ట్రాన్స్‌జెండర్స్ సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వ్యాఖ్యానించారు. ట్రాన్స్‌జెండర్స్‌కి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి డీబీవీ స్వామి అధ్యక్షతన ట్రాన్స్‌జెండర్ వెల్ఫేర్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమం, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా డీబీవీ స్వామి మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్స్‌కి ఆస్పత్రుల్లో ప్రత్యేక ఓపీ సదుపాయం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. బహిరంగ ప్రదేశాలు, ఆస్పత్రుల్లో ట్రాన్స్‌జెండర్స్‌కి ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. సెర్ప్, మెప్మా సహకారంతో ట్రాన్స్‌జెండర్స్‌కి స్వయం ఉపాధి కల్పిస్తున్నామని వివరించారు. తిరుపతిలో గరిమా గృహం ఏర్పాటు చేసి నిరాశ్రయులైన వారికి ఆసరా కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. ట్రాన్స్‌జెండర్స్‌లోని 676 మందికి ఇప్పటికే గృహాలు కేటాయించామని తెలిపారు. వారి రక్షణ కోసం సీఐడీ కేంద్ర కార్యాలయంలో స్వాభిమాన్ పేరుతో ప్రత్యేక ప్రొటెక్షన్ సెల్, హెల్ప్‌లైన్ (1091) ఏర్పాటు చేశామని అన్నారు. ట్రాన్స్‌జెండర్స్ కి గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని ప్రకటించారు. మనమిత్ర వాట్సాప్ యాప్, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా వారు ప్రభుత్వ సేవలను వినియోగిం చుకోవాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డీబీవీ స్వామి పేర్కొన్నారు.

# పదేపదే విమర్శలు తగని పని

అభివృద్ధి కోసం కష్టపడితే అడ్డుకోవడం సరికాదు

వైసిపి నేత బైరెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రి టిజి భరత్

**కర్నూలు, మే14 (నినాదం)** : అదే పనిగా విమర్శలు యచేయడం మానుకోవాలని వైసీపీ నేత బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డిపై ఏపీ పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కర్నూలు వేదికగా ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూల్‌లో తమ పోలింగ్ బూత్ ఇన్‌చార్జి సునీల్‌పై హత్యాయత్నం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై పోలీసులు బాలు అనే వైసీపీ వ్యక్తిని విచారించారని అన్నారు. దీంతో ఈ అంశాన్ని డ్రామా రూపంలో బైరెడ్డి తెరపైకి తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. ఆయనకు మైండ్ లేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ఒక జోకర్ అని జగన్‌కు కూడా తెలుసునని ఎద్దేవా చేశారు. తనపై లేని పోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఇంతవరకూ తమపై బైరెడ్డిలాగా ఆరోపణలు చేసిన వారు ఎవరు లేరని అన్నారు. ఈ విషయంలో తాను బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఈ పరువు నష్టం దావా కేసును ఆయన ఎలా ఫేస్ చేస్తారో చూస్తానని వార్నింగ్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పరిశ్రమలు, కంపెనీల రాకకోసం తాము ఎంతగా కష్టపడుతున్నామో ప్రజలందరికీ తెలుసునని మంత్రి



టీజీ భరత్ చెప్పుకొచ్చారు. ఐటీ కంపెనీలు, పరిశ్రమలు ఏపీకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, తాను ఎంతో కష్టపడుతు న్నామని వ్యాఖ్యానించారు. సీబీఎన్ బ్రాండ్ మూలంగానే తాము వీటిని సాధించగలుగుతున్నామని ఉద్ఘాటించారు. తమ మైండ్‌ను డైవర్ట్ చేయడానికి కర్నూలుకు బైరెడ్డి అనే ఓ జోకర్ వచ్చారని ఎద్దేవా చేశారు. ఆయన ఇక్కడకు వచ్చి పిట్టకథలు చెబుతున్నారని సెటైర్లు గుప్పించారు. బైరెడ్డి కర్నూలుకు వచ్చి తనపై లేని పోని ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. ఆయన చేసిన ఆరోపణలపై తాను పశ్చాత్తాపం చెందాల్సి వస్తోందని పేర్కొన్నారు. బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డికి చేతనైతే కర్నూలు నుంచి 2029 ఎన్నికల్లో వైసీపీ నుంచి టికెట్ తెచ్చుకోవాలని మంత్రి టీజీ భరత్ సవాల్ విసిరారు. ప్రజలు అప్పుడు ఆయనను గెలిపిస్తారో లేదో చూద్దామని అన్నారు. బైరెడ్డి చిన్నవయసులోనే జైలుకెళ్లారని.. హత్యకేసులో కూడా ఉన్నారని ఆరోపించారు. ఓర్వకల్లులో పరిశ్రమల కోసం తాము ఎంతో కష్టపడుతున్నామని చెప్పుకొచ్చారు. ఆయన వీటి గురించి తెలియకుండా చిల్లరగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సోషల్ మీడియాలో వైరల్ అయితే.. తాను చాలా గొప్పవాడినని బైరెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు. అందుకనే ఆయనకు జోకర్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి అని పేరు పెడుతున్నానని ఎద్దేవా చేశారు. తాను సీరియస్‌గా రాజకీయాలు చేస్తే తట్టుకోగలవా అని ప్రశ్నించారు. ఆయనకు నోటికి వచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. కర్నూలు వచ్చి స్టాండప్ కామెడీ షోలా.. బైరెడ్డి షో చేసి వెళ్లిపోయారని మంత్రి టీజీ భరత్ సెటైర్లు గుప్పించారు.

# "నిర్మల్ పోలీస్ మీ పోలీస్" పై అవగాహన కల్పించిన ఎస్పీ



**నిర్మల్ ప్రతినిధి/ కడం, మే14 (నినాదం)** : నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మారుమూల గ్రామం అయిన పెద్ద బెల్లల్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ హాజరై పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, ముఖ్యంగా ప్రతి కుటుంబం లోని ఇంటి పెద్దలకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, అలాగే మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి జిల్లా ఎస్పీ అవగాహన కల్పించారు. ఇంటి పెద్దలకు అవగాహన కల్పిం చడం ద్వారా వారు తమ పిల్లలకు సరైన మార్గదర్శనం చేసి, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, గంజాయి వంటి



మత్తు పదార్థాల కు దూరంగా ఉండేలా, మైనర్ వయస్సు లో వాహనాలు నడపకుండా బాధ్యతా యుతంగా ప్రవర్తించేలా సూచనలు చేయగలరని జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ మాట్లా డుతూ వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండా లని సూచించారు. మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక అవగాహన కల్పిస్తూ, 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా గంజాయి, గుడుంబా, కల్తీ కల్లు వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యంతో పాటు కుటుంబాలను కూడా నాశనం చేస్తాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమ మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామానికి స్వయంగా వచ్చి తమతో మాట్లాడి అవగాహన కల్పించడం పట్ల మహిళలు,ఉపాధి హామీ కార్మికులు, సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ అక్కడున్న మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించి, వారు తెచ్చుకున్న సద్ది లో ఏమున్నాయి అని ఆప్యాయంగా అడిగి తెలుసు కున్నారు.అనంతరం మహిళలు జిల్లా ఎస్పీ తో కలిసి సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, డిఆర్డిఓ అధికారి విజయ లక్ష్మి, ఖానాపూర్ ఇన్స్పెక్టర్ అజయ్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ,ఎస్ఐ లు, షి టీమ్ బృందం, గ్రామస్థులు,ప్రజలు, మహిళలు, 400 మంది ఉపాధి హామీ పథకం కార్మికులు పాల్గొన్నారు.

# సీఐఐ గ్రీన్ సిమెంటెక్ 2026 ప్రారంభం

**హైదరాబాద్, బ్యూరో మే 14 (నినాదం)** : కాన్ఫడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ నిర్వహిస్తున్న 'గ్రీన్ సిమెంటెక్ 2026' సదస్సు హైదరాబాద్‌లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రారంభమైంది. సిఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్ , సిమెంట్ మన్ను?ఫాక్చరర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 400 మందికి పైగా పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.'నెట్ జీరో కార్బన్ వైపు మార్గం' అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో తక్కువ కార్బన్ ఉద్గారాలతో సిమెంట్ తయారీ, డీకార్బనైజేషన్, సుస్థిర అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో కార్బన్ క్యాప్చర్ సాంకేతికతలపై ప్రత్యేక ప్రచురణను విడుదల చేశారు. 50కి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొన్న ఎక్స్‌పోలో ఆధునిక సిమెంట్ తయారీ



సాంకేతికతలను ప్రదర్శించారు.

# వ్యవసాయ అవసరాలకే చెరువు మట్టిని వినియోగించాలి

రేపటి నుంచి సంబంధిత తహశీల్దార్‌కు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి రూరల్,మే-14(నినాదం):** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులలోని చెరువు మట్టిని తమ వ్యవసాయ భూములకు తరలించేందుకు ఆసక్తి గల రైతులు రేపటి నుంచి సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని,జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరు లేని చెరువుల నుంచి చెరువు మట్టిని వ్యవసాయ భూములకు తరలిం



చుకోవడానికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులో రైతు వివరాలు,భూమి విస్తీర్ణం,పి.పి.బీ, వివరాలు రవాణా వాహనం వివరాలు, వాహన నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. సంబంధిత తహశీల్దార్ దరఖాస్తులను పరిశీలించి అనుమతులు జారీ చేస్తారని,రైతులు చెరువు మట్టిని తరలించుకోవచ్చని కలెక్టర్ వివరించారు. రైతులకు ఈ సారవంతమైన చెరువు మట్టిని పూర్తిగా ఉచితంగా అందజేసున్నామని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ చెరువు మట్టిని కేవలం వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని స్పష్టం చేశారు. చెరువు మట్టిని ఇతర అవసరాలకు మళ్లించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధించి,కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మావో మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతిని కలిసిన కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, మే14 (నినాదం):** మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ ఇటీవల జనజీవన స్రవంతిలో కలవగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు దేవ్ జీని కోరుట్ల పట్టణంలోని ఆయన సోదరుడు తిప్పిరి గంగాధర్ స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా రాజకీయాలపై ఇతర అంశాలపై చర్చించారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నాయకులు పుప్పాల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, ఎలిశెట్టి భూమారెడ్డి, ఎతిరాజం నర్సయ్య, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు ప్రభుత్వ స్కూళ్లల్లో విద్యా సుశిక్షితులైన ఉపాధ్యాయుల బోధన

కల్వకోట గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్

**మేడిపల్లి, మే14 (నినాదం):** ప్రైవేట్ కు ప్రభుత్వ స్కూళ్లల్లో సుశిక్షితు లైన ఉపాధ్యాయుల విద్యా బోధన ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధ్యమని మేడిపల్లి మండలం కల్వకోట గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్ అన్నారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కల్వకోటలో జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు, తల్లిదండ్రులను కల్వకోట గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత తీసుకురావాలని, అత్యధిక మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి ప్రైవేట్ కు దీటుగా స్కూల్ యూనిఫామ్ నోట్ బుక్స్ మార్నింగ్ స్నాక్స్ వంటి సదుపాయాలు



కల్పిస్తుందన్నారు. కల్వకోట పిల్లలను చేర్పించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యధిక మార్కులు సాధించిన పిల్లలకు ముందు భవిష్యత్తులో మార్కులు తీసుకురావాలని కల్వకోట పేరును మొదటి ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేసిన వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువ గ్రామ న్యాయవాది బొడ్డు నరేష్, వార్డు సభ్యులు సుధాకర్, నవీన్, సుమేరా, అనీష్, మోసిన్ పంచాయతీ కార్యదర్శి ఇళయచంద్ర హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తడచిన ధాన్యం చివరి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, మే14 (నినాదం):** నియోజక వర్గంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువారం కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని మెట్పల్లి మండలం విట్టంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి బుధవారం అర్ధరాత్రి



కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు టెలిఫోన్ లో సంబంధిత అధికారులతో కృష్ణారావు మాట్లాడారు. వెంటనే ధాన్యం కొనుగోలుకు తక్షణం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, స్థానిక సర్పంచ్ శ్రీమతి శ్రీ చిరంజీవి, గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ, వీడీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# రైతులు ఆర్థికంగా ఎదగాలంటే పంట మార్పిడిపై దృష్టి సారించాలి

రాను రాను వంట మార్పిడి చేయకుంటే రైతులకు భవిష్యత్తు లేదు

విజ్ఞన్న లేకుంటే 20 కిలోల కటింగ్.. మార్క్‌ఫెడ్ ద్వారామొక్కజొన్న కొనుగోళ్లు

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్, మే 14(నినాదం):** రైతులు ఆర్థికంగా ఎదగాలంటే పంట మార్పిడిపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు రైతులకు పిలుపునిచ్చారు.రాను రాను పంట మార్పిడి చే యకుంటే రైతులకు భవిష్యత్తు లేదని స్పష్టం చే శారు. సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రా మంలో గురువారం మార్క్ ఫెడ్ ద్వారా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులు రై తులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ, గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉం చుకుని, ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాల ను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాకు రూ. 2 వేల 4 వందల మద్దతు ధర నిర్ణయించింద న్నారు. రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా కొ నుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మియాపూర్, పెరకపల్లి గ్రామాలలో 4వందల ఎ కరాలలో రైతులు మక్కాజొన్న పంటను సాగు చే శారని దానికి అనుగుణంగా కొనుగోలు చేపడతా మని హామీ ఇచ్చారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అ లాగే రైతులందరూ ఆర్థికంగా ఎదగాలంటే పంట



మార్పిడి చేయాలని అన్నారు. పంట మార్పిడి చే యకుంటే రైతులకు భవిష్యత్తు తెలియదని సూ చించారు. తప్పనిసరిగా ప్రతి ఒక్క రైతు పంట మార్పిడి పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రా వు, స్థానిక సర్పంచ్ మేకల పోచాలు, ఉప సర్పం చ్ పూరెళ్ళ సదానందం, అల్లిపూర్ సర్పంచ్ కో దాటి సాయి కిరణ్, గట్టపల్లి సర్పంచ్ దేవేందర్, చి న్న బొంకూర్ సర్పంచ్ అబ్బోజి కవిత చారి, కాం గ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, పకీర్ యా దవ్, సుధాకర్ రావు తో పాటు రైతులు, ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో కాంగ్రెస్ డీఎంకెలది

# చెరగని స్నేహం

రాజకీయ పక్షాల పొత్తులు, స్నేహాలు బయటి వాళ్లు అనుకున్నంత బలహీనంగా ఉండవు. తమిళనాడులో మొన్న వెలువడిన ఫలితాల్లో 108 చోట్ల గెలిచి అత్యధిక స్థానాలు సాధించిన సింగిల్ పార్టీగా సినీ హీరో దళపతి విజయ్ నేతృత్వంలోని టీవీకే నిలిచిన విషయం తెలిసిందే. 234 స్థానాలున్న అసెంబ్లీలో మ్యాజిక్ ఫిగర్ కు 8 సీట్లు తక్కువ పడ్డాయి. మెజారిటీకి సమీప దూరంలో ఉన్న సందర్భాల్లో ఎక్కువ స్థానాలు గెల్చిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్లు ఆహ్వానించడం సంప్రదాయం. కానీ తమిళనాడు గవర్నర్ అర్లేకర్ నాలుగు సార్లు లోక్ భవన్ కు తిప్పించుకున్నా ఎటూ తేల్చకుండా నాన్చారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ ఏ పార్టీకి రానందున శాసనసభను సస్పెండెడ్ యానిమేషన్ లో పెట్టడం గాని, రాష్ట్రపతి పాలన విధించి మళ్లీ ఎన్నికలకు పోవచ్చన్న పుకార్లు లేచాయి. మీడియా కూడా రకరకాల ఊహాగానాలు ప్రచారం చేసింది. భావోద్వేగాలు బలంగా ఉండే తమిళనాడులో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు కల్పిస్తే ఆందోళనలు చెలరేగే ప్రమాదం కూడా ఉంది. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాజ్యాంగ సంక్షోభం తలెత్తకుండా చూసే బాధ్యతను కాంగ్రెస్ తీసుకుంది. తమ ఐదుగురు ఎమ్మెల్యేలు టీవీకేకు మద్దతు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించింది. వెనువెంటనే కమ్యూనిస్టు పార్టీలు, విసికె, ఐయుఎంఎల్ లు కూడా విజయ్ కు మద్దతిస్తామని ముందుకొచ్చాయి. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) కేరళంలో కాంగ్రెస్ అలయెన్స్ యునైటెడ్ ప్రంట్ (యుడిఎఫ్) లో ప్రధాని భాగస్వామిగా ఉంది. కాంగ్రెస్ చొరవతో ఆ పార్టీ కూడా విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించేందుకు అంగీకారం తెలిపింది.

అదే సమయంలో డిఎంకె పార్టీ పెద్దలు కాంగ్రెస్ నిర్ణయం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనిని కేంద్రంలోని అధికార బిజెపి, సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోదీ వెన్నుపోటుగా అభివర్ణించారు. అక్కడ ఏ పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయనీయకుండా గందరగోళం సృష్టించాలన్నదే వారి ప్రధాన లక్ష్యం. కాంగ్రెస్ ముందుకు రావడంతో మెజారిటీ అల్గోరిథమ్స్ ఒక్కసారిగా మారిపోయి విజయ్ ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించక తప్పని అనివార్యత గవర్నర్ కు ఏర్పడింది.

ఇదంతా పక్కన పెడితే అసలు కాంగ్రెస్ డిఎంకెల మధ్య ఏర్పడిన గ్యాప్ అంత పెద్దదేమీ కాదు. ఏఐడిఎంకె పార్టీ మద్దతు లేకుండా ప్రభుత్వం ఏర్పాటు అవ్వాలనేది డిఎంకె అధినేత స్టాలిన్ ఆలోచన కూడా. ఇవేమీ గుర్తించని మీడియా, బిజెపి అగ్రనాయకత్వం అన్న దమ్ముల్లా కలిసి ఉన్న పార్టీల మధ్య పూడ్చలేనంత అగాథం ఏర్పడిందని ప్రచారం చేసాయి.

మా రెండు పార్టీల బంధాన్ని కేవలం సాధారణ కూటమిగా చూడలేం. ఇది రెండు దశాబ్దాలుగా పరస్పర రాజకీయ అవసరాలతో పెనవేసుకున్న వ్యూహాత్మక బంధం. ఒక పార్టీ మరొకదానిపై ఆధారపడే సంబంధం కాదు. ఇరు పార్టీలకూ ఒకదాని అవసరం మరొకదానికి ఉంది.

తమిళనాడులో డీఎంకే కూటమిలో కొనసాగుతున్నప్పటికీ, కాంగ్రెస్ తన స్వంత రాజకీయ ప్రాభల్యాన్ని పూర్తిగా కోల్పోవద్దనే ఆలోచనలో ఉంది. గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ తమిళనాడులో డీఎంకేపైనే ఆధారపడుతోంది. ఫలితంగా స్వతంత్ర రాజకీయ విస్తరణ దాదాపు నిలిచిపోయింది. భవిష్యత్తులో డీఎంకే బలహీనపడినా, కూటమి సమీకరణలు మారినా ప్రత్యామ్నాయ



రాజకీయ ఐక్యతలు అవసరమవుతాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. టీవీకే ఎదుగుదలని కాంగ్రెస్ ఆ కోణంలో కూడా పరిశీలిస్తోంది.

అదే సమయంలో టీవీకే బీజేపీ వ్యతిరేక ఓట్లను పూర్తిగా చీల్చకుండా, భవిష్యత్తులో కూటమి రాజకీయాల్లో ఉపయోగపడే శక్తిగా మారవచ్చనే లెక్కలు కూడా కాంగ్రెస్‌లో ఉన్నాయి. తమిళనాడులో పూర్తిగా డీఎంకేపైనే ఆధారపడకుండా కొంత రాజకీయ స్వేచ్ఛను కాపాడుకోవలనే ప్రయత్నం కూడా ఇందులో ఉంది.అయితే ఈ వ్యూహం కాంగ్రెస్‌కు ఎంత అవసరమో, డీఎంకేతో సంబంధం కూడా అంతే అవసరం.

కాంగ్రెస్‌కు డీఎంకే సాధారణ ప్రాంతీయ మిత్రపక్షం కాదు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ బలానికి ప్రధాన ఆధారాల్లో డీఎంకే ఒకటి.

2004 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే 16 స్థానాలు, కాంగ్రెస్ 9 స్థానాలు దక్కించుకున్నాయి. అదే విజయంతో యూపీఏ-1 ప్రభుత్వానికి పునాది పడింది.2009లో కూడా ఈ కూటమి మరోసారి భారీ విజయాన్ని సాధించింది. డీఎంకే 18 లోక్‌సభ స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 8 స్థానాలు దక్కించుకుంది. యూపీఏ-2 ప్రభుత్వ స్థిరత్వానికి ఈ సంఖ్యలు కీలకంగా మారాయి.2014లో కాంగ్రెస్ జాతీయ స్థాయిలో బలహీనపడిన తర్వాత కూడా తమిళనాడు ఆ పార్టీకి ఊపిరిగా నిలిచింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమి తమిళనాడులో భారీ విజయం సాధించింది. డీఎంకే 23 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 8 స్థానాలు దక్కించుకుంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పునరుద్ధరణలో తమిళనాడు కీలక పాత్ర పోషించింది.

2024 ఎన్నికల్లో కూడా డీఎంకే 22, కాంగ్రెస్ 9 లోక్‌సభ స్థానాలు గెలుచుకోవడం ఈ బంధం బలాన్ని మరోసారి నిరూపించింది.

అయితే ఈ సంబంధం కాంగ్రెస్‌కే కాదు.. డీఎంకేకూ అంతే కీలకం.

డీఎంకే తమిళనాడులో బలమైన పార్టీ అయినప్పటికీ, జాతీయ రాజకీయాల్లో ప్రభావం కొనసాగించాలంటే కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీతో స్నేహం అవసరం. తమిళనాడులో ముఖ్యంగా ముస్లింలు, క్రైస్తవులు, దళిత వర్గాల్లోని కొంత మద్దతు ఇంకా కాంగ్రెస్‌కు ఉంది. దక్షిణ, మధ్య తమిళనాడులో సంప్రదాయ కాంగ్రెస్ కుటుంబాల ఓటు బ్యాంకు కూడా దన్నుగా ఉంది.

ఈ సామాజిక వర్గాల మద్దతు డీఎంకే కూటమికి అదనపు బలం ఇస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఓటు సమీకరణలు కీలకంగా మారుతున్నాయి.

2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దీనికి పెద్ద ఉదాహరణ. జయలలిత మరణానంతరం ఏర్పడిన రాజకీయ మార్పుల సమయంలో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే అధికారంలోకి రావడంలో కాంగ్రెస్ కూటమి పాత్ర ముఖ్యమైంది. మైనార్టీ ఓట్ల సమీకరణ, కూటమి స్థిరత్వం, ప్రాంతీయ సామాజిక సమీకరణలో కాంగ్రెస్ సహకారం డీఎంకే విజయానికి దోహదపడింది.

మరోవైపు డీఎంకే కష్టకాలంలో కాంగ్రెస్ కూడా అండగా నిలిచింది.

2010ఉ2013 మధ్య 2జీ స్పెక్ట్రం కేసు సమయంలో డీఎంకే తీవ్ర రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంది. ఆ సమయంలో ప్రతిపక్షాలు, మీడియా తీవ్రంగా దాడి చేసినప్పటికీ కాంగ్రెస్ వెంటనే డీఎంకేను వదిలిపెట్టలేదు. యూపీఏ ప్రభుత్వంలో డీఎంకేతో సంబంధాలను కొనసాగించింది. రాజకీయ అవసరాలు, కూటమి గణితం, దీర్ఘకాల ప్రయోజనాల దృష్ట్యా కాంగ్రెస్ ఆ నిర్ణయం తీసుకుంది.2014 తర్వాత బీజేపీ డీఎంకే ప్రధాన రాజకీయ ప్రత్యర్థిగా మారిన సమయంలో కాంగ్రెస్ డీఎంకేకు ఢిల్లీలో బలమైన మిత్రపక్షంగా నిలిచింది. ఫెడరలిజం, రాష్ట్ర హక్కులు, ప్రతిపక్ష ఐక్యత, ఇండియా కూటమి నిర్మాణం వంటి అంశాల్లో రెండు పార్టీలు కలిసి పనిచేశాయి.

అందుకే ప్రస్తుతం కనిపిస్తున్న విభేదాలను శాశ్వత శత్రుత్వంగా చూడటం తొందరపాటు అవుతుంది. రాజకీయాల్లో భావోద్వేగాల కంటే అవసరాలకే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది.2029లో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బలంగా నిలవాలంటే డీఎంకే అవసరం. అలాగే జాతీయ రాజకీయాల్లో ప్రభావం కొనసాగించాలన్నా, బీజేపీకి వ్యతిరేకంగా బలమైన జాతీయ వేదిక కావాలన్నా డీఎంకేకూ కాంగ్రెస్ అవసరం.

రెండు దశాబ్దాలుగా ఎన్నికలు, కూటమి ప్రభుత్వాలు, రాజకీయ సంక్షోభాలు, పార్లమెంట్ పోరాటాలతో బలపడిన బంధాలు- ఒక్కసారిగా విచ్ఛిన్నమవడం భారత రాజకీయాల్లో చాలా అరుదు.

**బెక్కెం వేణుగోపాల్ రెడ్డి,**
**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి,**
**కొల్లాపూర్ నియోజకవర్గం.**
**(9948810041)**



### వరుస విజయాలతో

## ఆర్‌సిబి దూకుడు

**శతకంతో మరోమారు చెలరేగిన కోహ్లీ**

**ఒత్తిడిలోనే బాగా అడుతానన్న విరాట్**

న్యూఢిల్లీ: ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ డిఫెండింగ్ ఛాంపియ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దూకుడుగా ఆడుతోంది. ఈ క్రమంలో వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. తాజాగా కోల్‌కతాపై సూపర్ విక్టరీ సాధించింది. విరాట్ కోహ్లీ 105 పరుగుల అజేయ శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలిచాడు. ఐపీఎల్‌లో 9వ సెంచరీని నమోదు చేశాడు. అయితే, తనకు శతకం కంటే మ్యాచ్‌ను ముగించడమే అత్యంత ముఖ్యమైన విషయమని కోహ్లీ తెలిపాడు. ఒత్తిడి వల్ల మనలోని మెరుగైన ఆట బయటకు వస్తుందని అభిప్రాయపడ్డాడు.

సెంచరీ తర్వాత పెద్దగా సంబరాలు చేసుకోలేదు. ఈ రెండు పాయింట్లు ఎంత ముఖ్యమో మాకు తెలుసు. జట్టు విజయంలో భాగం కావడం ఎప్పుడూ ఆనందమే. చివరివరకూ క్రీజ్‌లో ఉంటే గెలిచే అవకాశాలు ఎక్కువ. గత రెండు మ్యాచుల్లో పరుగులు చేయలేదు. ఆ వెలితి నన్ను లోలోపల తినేయడం మొదలు పెట్టింది. నేను బాగా ఆడతాను. బంతిని సరిగ్గా కొడతానని నాకు తెలుసు. ఇప్పుడు కూడా నేనేవి □ కొత్తగా ప్రయత్నించలేదు. ఒత్తిడి ఉండటం సహజమే. కానీ, అది కూడా మనలోని మెరుగైన ఆటతీరును బయటకు తీసుకొచ్చేందుకు సాయపడుతుంది. నెట్స్‌లోనూ నేను విపరీతంగా సాధన చేస్తా. గత వైఫల్యాలు కూడా మనల్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. ఏం చేయాలనే దానిపై ఓ స్పష్టత వచ్చేలా చేస్తాయని కోహ్లీ తెలిపాడు. ఈ మ్యాచ్‌లో నేనేవి □ కొత్తగా ప్రయత్నించలేదు. నా ఆటపై నమ్మకం పెట్టుకున్నా. ఎక్కువగా బౌండరీలు కొట్టేందుకు చూశా. ఖాళీల్లో బంతిని పంపా. అలాగే ఎప్పుడు సిక్సలు కొట్టాలనే దానిపైనా స్పష్టతతో ఉన్నా. మ్యాచ్‌లో ఎప్పుడూ వెనకబడిపోకుండా ఉండేందుకు సింగిల్స్, డబుల్స్ పైనా దృష్టిపెట్టా. ఈ విషయాలు నన్ను సంతోషపెట్టాయి. రికార్డులను బ్రేక్ చేయడం సంగతి అటుంచితే.. నాకు ఆడటం ఇష్టం. నా మనసులోని భావం అదే. ఈ స్థాయిలో ఆడడమే ఎంతో గౌరవం. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. క్రికెట్‌పై నాకున్న ప్రేమ అది. మైదానంలోకి దిగితే మనసంతా అక్కడే ఉండిపోతుంది. ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటా. దేవుడి దయ వల్ల మంచి ఇన్నింగ్స్ ఆడగలిగా. అందుకు ఎప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటా అని కోహ్లీ వెల్లడించాడు.

# కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖార్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీ యానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్లు రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది.

**సంపాదకీయం**

ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రావి□ణ ప్రాంతాల్లో ఉపాధి హావి□ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికి తోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్ధనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్థనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్ధరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

# వారానికి ఓ సారి వెహికిల్ హాలిడే ప్రతిపాదన

**వర్క్‌ఫ్రమ్‌పైనా మావేశంలో సుదీర్ఘ చర్చ**

**మంత్రులు సైకిళ్లపై సచివాలాయానికి రావాలసి సూచన**

**ప్రజలకు అవహ్యాన కల్పించాలని నిర్ణయం**

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించినట్లు సమాచారం. సూర్యఘర్, పీఎం కుసుంను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని సూచించారు. అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ వి□ద రావాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షోభ నిర్వహణ అందరికీ రావాలని సూచించారు. సంక్షోభాన్ని మేనేజ్ చేయడం అందరు తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులకు బాధ్యత ఉంటుందని తెలిపారు. దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని తెలిపారు. ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. పొదుపు చర్యలని మనం ఒకేసారి ప్రజలకు చెబితే ఇబ్బంది పడతారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నిదానంగా వెళ్దామని పవన్ కల్యాణ్ సూచించారు. రెండు రోజుల పాటు మనం ప్రజలకు అన్ని పొదుపు చర్యలు వివరిద్దామని సీఎం అన్నారు. అలానే చేద్దామని మిగతా మంత్రులు చెప్పారు. వర్క్ ఫ్రం హోం, కార్ పూలింగ్ పాటించాలని సీఎం సూచించారు. ఆయా శాఖల్లో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కార్యదర్శులు నివేదిక ఇవ్వాలని కోరారు. ఒక కేబినెట్ సబ్‌కమిటీని నియమిస్తే బాగుంటుందని వివరించారు. ముందుగా ప్రజలకు అన్ని విషయాలు విడమర్చి చెబుదామని మంత్రులు ప్రస్తావించారు. ప్రజలకు అవగాహన కలిగించిన తర్వాత మనం ఒక నిర్ణయం తీసుకుందామని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు.కాగా, మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సమయానికి రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా సమావేశం ఉందని చెప్పిన రాకపోతే ఎలా అని సీరియస్ అయ్యారు. సీరియస్‌నెస్ లేకపోతే ఎలా అని మందలించారు. ఈ భేటీకి సమయానికి రానివాళ్ల పేర్లు రాసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు ఎయిర్‌పోర్ట్ పీపీపీ మోడ్‌లో అభివృద్ధిపై చర్చించారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఓ Sఓఇలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరి



శ్రమలకు మౌలిక సదుపాయాలపై మాట్లాడారు. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చారు. పంప్డ్ స్టోరేజీ, బయోగ్యాస్ య నిట్లకు అనుమతి ఇచ్చారు. శుద్ధ ఇంధనం రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందాన్ని నియమించాలని మంత్రి మండలి సమావేశంలో నిర్ణయించారు.

# స్వార్థమే పరమార్థం.. కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం

**మే 15... అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం**

కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది బంధువుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు.

భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లింది. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూలతూగాయనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు, వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటిలోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు.



అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండేవి. ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదండ్రులు, అత్తమామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదల నిలయాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించినప్పటికీ వంశవృక్షపు వేళ్ల మూలాలు మాత్రం మొదటి కుటుంబంను అల్లుకునే ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో.

విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది.

ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగక్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు.

డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం చిక్కడం లేదంటే కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం.

కుటుంబ దౌర్జన్యం చట్టం 498-ఎను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించుకోవడం సముచితంగా ఉంటుందని అనుభవజ్ఞుల భావన. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. "రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు కుటుంబ సమైక్యత, సంఘటితం గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయమిది.

జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సుస్థిర కుటుంబాలకు దోహదం చేయడం, నైపుణ్యాన్నీ, అనుభవాలను, సామాజిక విలువలను పరస్పరం పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి అంశాలపై నేటి తరానికి అవగాహన కల్పించాల్సిన తరుణమిది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్....
9440595494

# ముక్క లేనిదే..ముద్ద దిగేదెట్లు..?

## మస్తుగా పెరిగిన మటన్...చికెన్ రెట్లు

### మాంసం ప్రియులకు భారీ షాక్

### ఎండ తీవ్రతే కారణమంటున్న వ్యాపారులు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం): ఏం కొనేటట్టు లేదు...ఏం తినేటట్టు లేదు నాగులో నాగన్నా..అన్నట్లుగా ఈనాడు మాంసం ప్రియుల పరిస్థితి నెలకొంది. తెలంగాణాలో చుక్క..ముక్క లేనిదే ఓ కార్యం జరుగదు...శుభ కార్యమైనా అశుభ కార్యమైనా నీసు అనేది ఉంటుంది. ఒకప్పుడు ఇంటికి చుట్టాలు వస్తే మాత్రమే నీసు కూరలు వండే వారు..కానీ రానురాను ముక్క లేనిదే ముద్ద దిగదనే పరిస్థితికి చేరుకున్నారు. ఈ క్రమంలో చికెన్ మటన్ ధరలు అమాంతం పెరిగిపోవ డంతో మాంసం ప్రియులు బోరుమంటు న్నారు. ముక్క లేకుండా ఎట్టా తినుడు మావా అంటూ గ్రామాల్లో చర్చించుకుంటున్న సందర్భాలు కనిపించడం విశేషం.

**భారీగా పెరిగిన చికెన్, మటన్ ధరలు..**

వేసవి తీవ్రత, పెళ్లిళ్ల సీజన్, సరఫరా తగ్గడంతో చికెన్, మటన్ ధరలు ఆకాశాన్నంటాయి. కిలో చికెన్ రూ.360, మటన్ రూ.1100 నుంచి రూ. 1300 వరకు చేరింది. కోళ్ల మరణాలు పెరగడం, డిమాండ్ అధికమవడంతో మాంసం ప్రియులు కొనేందుకు జంకుతున్నారు. జూన్ నెలాఖరు వరకు ధరలు ఇలానే కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

**సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్న...**

సాధారణంగా మటన్ తో పోలిస్తే నాన్ వెజ్ ప్రియులు ఎక్కువగా చికెన్ ను తింటారు. ఈ క్రమంలో చికెన్‌కు డిమాండ్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ధరలు అందుబాటులో ఉంటాయన్న కారణంతో సామాన్యులు ఎక్కువగా చికెన్‌కే మొగ్గు చూపుతారు. అయితే ప్రస్తుత కాలంలో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ఎండలు.. పెళ్లిళ్ల సీజన్.. సరఫరా తగ్గుదల.. వెరసి చికెన్ ధరలు భారీగా పెరిగాయి. రోజురోజుకూ చికెన్, మటన్ ధరలు పెరుగుతుండటంతో సామాన్యులు కొనాలా వద్దా అన్న పరిస్థితి నెలకొంది. వారం రోజుల నుంచి పరిశీలిస్తే చికెన్ (కోడి మాంసం) ధరలు అమాంతం 80 రూపాయల వరకు పెరిగింది. గతవారం కేజీ చికెన్ రూ.260 వరకు ఉండగా.. ప్రస్తుతం కిలో





చికెన్ ధర రూ.360 పలుకుతోంది.

**తాజాగా చికెన్ రేట్లు చూస్తే...**

తాజా చికెన్ రేట్ల ప్రకారం.. ఫామ్ రేట్ లైవ్ బర్డ్ (కోడి కిలో) 170 నుంచి 180 ఉంది. డ్రెస్డ్ చికెన్ రూ.320 –330 వరకు అమ్ముతున్నారు. స్కిన్ లెస్ రూ.350 నుంచి రూ.360 వరకు విక్రయిస్తున్నారు. గుడ్లు డజన్ రూ.72 నుంచి 75 వరకు విక్రయిస్తున్నారు. చికెన్ రేట్లు భారీగా పెరగడంతో మాంసం ప్రియులు కోడి మాంసం కొనాలంటే జంకుతున్నారు. ప్రస్తుతం ధరలు మరింత పెరగడంతోపాటు జూన్ నెలాఖరు వరకు ఇలానే ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు.

**మార్కెట్‌కు తగ్గిన కోళ్ల సరఫరా...**

వేసవి తీవ్రత కారణంగా కోళ్ల మరణాలు పెరగడం, ఫారాల్లో ఉత్పత్తి తగ్గడం వల్ల మార్కెట్‌లో సరఫరా తగ్గిందని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు పెళ్లిళ్లు, ఫంక్షన్లు, హోటళ్ల నుంచి డిమాండ్ పెరగడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయని చెబుతున్నారు. ఇప్పటికే ధరలు పెరుగుతుండటంతో వ్యాపారం కూడా తగ్గిపోయిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఒక్క బిర్యానీఆకు మీ ఆరోగ్యాన్ని మార్చేస్తుంది..!



**మన భారతీయ వంటగదిలో పోపు డబ్బాలో తప్పనిసరిగా ఉండే దినుసులలో బిర్యానీ ఆకు ఒకటి. కేవలం బిర్యానీలు, పులావ్‌లలో సువాసన కోసమే దీన్ని వాడుతామని చాలామంది అనుకుంటారు.కానీ, సాధారణ అన్నం వండేటప్పుడు కూడా బిర్యానీ ఆకును వేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.**



**జీర్ణక్రియకు అమృతం:** బియ్యం వండినప్పుడు అందులో ఉండే కార్బోహైడ్రేట్లు కొంతమందికి అజీర్తి లేదా కడుపు ఉబ్బరాన్ని కలిగిస్తాయి. అన్నం ఉడికేటప్పుడు బిర్యానీ ఆకు వేయడం వల్ల అందులోని రసాయన సమ్మేళనాలు అన్నంతో కలిసి జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. ఇది గ్యాస్, ఎసిడిటీ సమస్యలను దూరం చేస్తుంది.

**పోషకాల గని:** బిర్యానీ ఆకులో విటమిన్–ఏ, విటమిన్–సీ, ఐరన్, పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో తోడ్పడతాయి. అన్నం వండేటప్పుడు ఆకులోని పోషకాలు అన్నానికి పట్టి, మనం తినే ఆహారాన్ని మరింత పోషకవంతంగా మారుస్తాయి.



**మధుమేహ నియంత్రణ:** ముఖ్యంగా టైప్–2 డయాబెటిస్‌తో బాధపడేవారికి బిర్యానీ ఆకు ఎంతో మేలు చేస్తుంది. ఇది ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచి, రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. అన్నంలో దీన్ని చేర్చడం వల్ల గ్లైసెమిక్ ఇండెక్స్‌పై సానుకూల ప్రభావం చూపుతుంది.

**గుండె ఆరోగ్యం, ఒత్తిడి తగ్గింపు:** బిర్యానీ ఆకులో రుటిన్ మరియు కెఫిక్ యాసిడ్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండెలోని రక్తనాళాల గోడలను బలోపేతం చేస్తాయి. అంతేకాకుండా, దీనిలోని సుగంధ తైలాలు మనస్సును ప్రశాంతంగా ఉంచి, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.

# ఐక్యతతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం అభినందనీయం

### . . . కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, మే 14 (నినాదం) :** ప్రభుత్వంపై ఆధారపడకుండా కాలనీవాసులు ఐక్యతతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఓల్డ్ ఎన్జీవోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలోకెల్లా అత్యధికంగా వ్యాపారులు, మేధావులు, విద్యావం తులు ఎన్జీవోస్ కాలనీ లోనే ఉన్నార న్నారు. అందరి కృషితోనే అద్భుతమైన నిర్మాణం జరిగిందన్నారు. ప్రభుత్వ సహకారం కూడా ఉండాలని, తన ఎమ్మెల్యే ఫండ్ వచ్చిన తర్వాత తన వంతు సహకారం అందిస్తానన్నారు. తన ట్రస్టు ద్వారా సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే పాత పనులపై అనేకసార్లు



మంత్రులు అధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. తొందర్లో సీఎం ని కలిసి నగరాభివృద్ధి కోసం లేఖను అందించనున్నట్లు చెప్పారు. ఎలక్షన్ల ముందే రాజకీయమని, తర్వాత అందరిని కలుపుకొని అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో కేంద్ర నిధులు పుష్కలంగా అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో మూడు జిల్లాలకు రింగ్ రోడ్డు కేటాయించాం`న్నారు. కానీ నిజామాబాద్ కి కేటాయించకపో వడం దురదృష్టకరమని వాపోయారు. రాష్ట్రంలో వరంగల్ తర్వాత అతిపెద్ద నగరం నిజామాబాద్ అని, అయినా మంజూరు చేయలేదన్నారు. అలాగే రాష్ట్రంలో ఒక్క రూపాయి కూడా స్పెషల్ ఫండ్ మంజూరు కాని నియోజకవర్గం నిజామా బాద్ ఒక్కటేనన్నారు. పక్కనే ఉన్న రూరల్ కు అందజేస్తున్నారు కానీ ఇందురుపై వివక్ష చూపుతున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, నూడా చైర్మన్ కేశ వేణు వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, కార్పొరేటర్లు జ్యోతి, మురళి, నాగోల్ల లక్ష్మీనారా యణ, పరమేశ్వర్, మఠం పవన్, ప్రవీణ్ గౌడ్, అసోసియేషన్ అధ్యక్షుడు పోతనకర్ లక్ష్మీనారా యణ, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వాసు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఈవీ కొనుగోలుదారులకు సర్కార్ గుడ్ న్యూస్..

# రూ. లక్ష సబ్సిడీ.. 50% టాక్స్ తగ్గింపు..!

దేశవ్యాప్తంగా కాలుష్య నియంత్రణ, పెరుగుతున్న ఇంధన ధరల భారాన్ని తగ్గించడంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఇందులో భాగంగానే పర్యావ రణహిత రవాణా వ్యవస్థను ప్రోత్సహిం చడానికి ఎలక్ట్రిక్ వాహనాల (EV) వినియోగాన్ని పెంచేలా సరికొత్త వ్యూహాలను అమలు చేస్తున్నాయి.




తాజాగా బీహార్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళా సాధికారతను ప్రోత్సహించే దిశగా ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో 'బీహార్ ఎలక్ట్రిక్ వాహనాల (సవరణ) విధానం 2026' కు ఆమోదం లభించింది.

ఈ కొత్త ఈవీ విధానం ప్రకారం, రాష్ట్రంలో ఎలక్ట్రిక్ కార్లను (ఫోర్ వీలర్స్) కొనుగోలు చేసే మహిళలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. మహిళలు ఈవీ కార్లను కొనుగోలు చేస్తే ఏకంగా రూ. 1 లక్ష వరకు నేరుగా సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందించనుంది. ఇది మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి, పర్యావరణహిత ప్రయాణాన్ని ఎంచుకోవడానికి ఎంతో దోహదపడుతుంది. ఈ కొత్త విధానం కేవలం కార్లకే పరిమితం కాకుండా, ద్విచక్ర, త్రిచక్ర వాహనాల కొనుగోలుదారులకు కూడా భారీ ఉపశమనాన్ని కలిగిస్తోంది. వాహనాల కేటగిరీని బట్టి సబ్సిడీ విధానం మారుతుంది.

సాధారణ వర్గానికి చెందిన వ్యక్తులు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి 10,000 రూపాయల వరకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తులు 12,000 రూపాయల వరకు సబ్సిడీని పొందుతారు. ఎలక్ట్రిక్ కార్గో త్రిచక్ర వాహనాల కోసం, సాధారణ వర్గానికి 50,000 రూపాయల వరకు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 60,000 రూపాయల వరకు సబ్సిడీ లభిస్తుంది. దీంతో పాటు, బీహార్‌లో ఈవీ వాహనాలను కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రతి ఒక్కరికీ మోటారు వాహన పన్నులో (వీశీశీత ఎవప్తఅఎశ్రీవ ఖఇ) ఏకంగా 50 శాతం వరకు రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ స్క్రాపేజ్ విధానానికి అనుగుణంగా, పాత పెట్రోల్, డీజిల్ వాహనాలను స్క్రాప్ చేసి కొత్త ఈవీలను కొనే వారికి అదనపు ప్రయోజనాలు కూడా అందుతాయి.

రాష్ట్రంలో కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన గాలిని అందించడమే లక్ష్యంగా బీహార్ ప్రభుత్వం పని చేస్తోంది. 2030 నాటికి రాష్ట్రంలో నమోదయ్యే మొత్తం కొత్త వాహనాలలో కనీసం 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలే ఉండాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ లక్ష్యం గనుక నెరవేరితే, రాష్ట్రంలో ప్రతి ఏటా సుమారు 100 మిలియన్ లీటర్ల పెట్రోల్, డీజిల్ ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది సామాన్యుడి జేబుకు రవాణా ఖర్చులను తగ్గించడమే కాకుండా, పర్యావరణాన్ని ఎంతగానో కాపాడుతుంది.

ఎలక్ట్రిక్ వాహనదారులకు ఛార్జింగ్ ఇబ్బందులు లేకుండా చూసేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో భారీగా ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. నగరాల్లోని షాపింగ్ మాల్స్, హోటళ్లు, పెట్రోల్ పంపులు, పెద్ద నివాస సముదాయాలలో ఈవీ ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసే నిర్వాహకులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను కూడా అందించనున్నారు. బీహార్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రవాణా రంగాన్ని సరికొత్త హరిత మార్గం వైపు నడిపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

### సామాన్యులకు పాల సెగ..

# భారీగా పెరిగిన ధరలు

### నేటి నుంచే కొత్త రేట్లు!

నిత్యావసర ధరల పెరుగుదలతో సతమతమవుతున్న సామాన్యులకు దేశీయ దిగ్గజ డైరీ సంస్థ అమూల్ మరో చేదు వార్త చెప్పింది. అమూల్ బ్రాండ్‌ను మార్కెటింగ్ చేసే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ అన్ని రకాల పాల ప్యాకెట్లపై లీటరుకు రూ.

2 పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో 500 మి.లీ అమూల్ గోల్డ్, అమూల్ శక్తి, అమూల్ తాజా ప్యాకెట్ల ధరలు ఒక్కో రూపాయి పెరిగాయి. అమూల్ బాటలోనే మదర్ డైరీ కూడా ఢిల్లీ–చీజ=, ఇతర ప్రాంతాల్లో లీటర్ పాలపై రూ. 2 పెంచుతున్నట్లు తెలిపింది. ఈ పెరిగిన ధరలు మే 14 నుండి దేశవ్యాప్తంగా అన్ని మార్కెట్లలో అమలులోకి వచ్చాయి.

అమూల్ గోల్డ్ ధర లీటరుకు రూ.68 నుండి రూ.70కి పెరగగా, అమూల్ తాజా ధర రూ.55 నుండి రూ.57కి పెరిగింది. మదర్ డెయిరీ గేదె పాలు లీటరుకు రూ.75 నుండి రూ.80కి చేరగా, ఫుల్ క్రీమ్ మిల్క్ ధర రూ. 69 నుండి రూ.72కి పెరిగింది. అధిక సేకరణ ఖర్చులు, సీజనల్ సరఫరా ఒత్తిళ్లు, పంపిణీ ఖర్చుల కారణంగా ఈ ధరలు పెరిగాయి.

ఇప్పటికే దేశంలో ఇంధన కొరత కారణంగా నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇప్పుడు పాల ధరలు సైతం పెరగడంతో వంటింటి ఖర్చు తడిసి మోపెడు కానుంది. పాల ధరల పెంపు అనేది సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపే అంశం. మీరు అన్నట్లుగా, ఇటీవల కాలంలో పాల ధరలు పెరగడం వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు.




పాల ధరలు పెరగడానికి ప్రధానంగా ఈ క్రింది 4 కారణాలు కనిపిస్తున్నాయి:

దాణా ఖర్చులు పెరగడం: పశువులకు పెట్టే గడ్డి, తవుడు, ఇతర పోషక ఆహారం ధరలు పెరగడం వల్ల పాల ఉత్పత్తి వ్యయం పెరిగింది.రవాణా ఛార్జీలు: పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం వల్ల పాలను గ్రామాలనుండి నగరాలకు తరలించే ఖర్చు పెరిగింది.వేసవి ప్రభావం: సాధారణంగా వేసవి కాలంలో పశువుల నుండి పాల దిగుబడి తగ్గుతుంది, ఇది డిమాండ్, సరఫరా మధ్య వ్యత్యాసానికి దారితీస్తుంది.
నిర్వహణ ఖర్చులు: ప్యాకేజింగ్ మరియు విద్యుత్ ఛార్జీలు పెరగడం వల్ల డైరీ కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారులపై వేస్తున్నాయి.
చిన్న చిట్కా: ధరలు పెరుగుతున్న సమయంలో, లూజ్ మిల్క్ (విడిగా అమ్మే పాలు) కంటే ప్యాకెట్ పాలు లేదా ప్రభుత్వం సరఫరా చేసే పాల కేంద్రాల (ఉదాహరణకు తెలంగాణలో విజయ డైరీ) వద్ద ధరలు కొంత తక్కువగా ఉండే అవకాశం ఉంటుంది.

# అమెరికా దిగ్గజ సంస్థల్లో లేఆఫ్‌లు..!

ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ 'సిస్కో'.. మరోవిడత ఉద్యోగ కోతలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో దాదాపు 4,000 మందిని తొలగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది (జఱంఎశీ శ్రీఖఎశీటటం). ఇది మొత్తం సిబ్బందిలో 5 శాతం కంటే తక్కువని పేర్కొంది. దీర్ఘకాలిక వృద్ధికి సంబంధించిన రంగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నంలో భాగంగానే ఈ మార్పులు ఉన్నాయని సీఈవో చక్ రాబిన్స్ వివరించారు. మరోవైపు.. మూడో త్రైమాసికంలో 12 శాతం వృద్ధితో 15.8 బిలియన్ డాలర్ల




ఆదాయం సమకూరినట్లు కంపెనీ వెల్లడించింది.
మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ వందల సంఖ్యలో ఉద్యోగాలను తొలగించనుంది. మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం అంటే దాదాపు 875 మందిని తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా సంస్థాగతంగా నిలదొక్కుకునేందుకు పలు మార్పులు అమలుచేశామని ఈ అమెరికా సంస్థ ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. మరోవైపు వాల్‌మార్ట్ 1000 మంది ఉద్యోగులను తొలగించనుంది లేక వేరే విభాగాలకు బదిలీ చేయనుంది. ఈ విషయాన్ని అమెరికాకు చెందిన ప్రముఖ సంస్థ వాల్‌మార్ట్ వెల్లడించింది. గ్లోబల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రొడక్ట్ బృందాలను విలీనం చేయనుంది.

# లాభాల్లో ముగిసిన దేశీయ మార్కెట్ సూచీలు



దేశీయమార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి (ర్శీషెని మీుతీనివ్ ుశీఖుఎ). కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు, అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో మన సూచీలు లాభాల్లో కదలాడాయి. బ్యాంక్, ఫార్మా, లోహ రంగ స్టాక్స్ రాణించడంతో నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 800 పాయింట్ల వరకు పెరిగింది.

సెన్సెక్స్ ఉదయం 74,947 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 75,681 గరిష్ఠానికి చేరింది. చివరకు 789 పాయింట్ల లాభంతో 75,398 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 277 పాయింట్లు పెరిగి, 23,689 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.73 వద్ద సెటిల్ అయింది. నిఫ్టీ సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ లాభాల్లో కదలాడాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీఎసీస్ స్టాక్స్ నష్టపోయాయి.

గురువారం ఆసియా మార్కెట్లు జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కొస్పి, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. అలాగే అమెరికా–చైనా మధ్య చర్చలతో సానుకూల ఫలితాలు వస్తాయని మదుపర్లు ఆశిస్తున్నారు. చమురు ధరలు ఇప్పటికీ భగ్గుమనే అంటున్నా.. వారు ఈ చర్చలపైనే ఆశలు పెట్టుకున్నారు. టెలికాం ఆపరేటర్ భారతీ ఎయిర్‌టెల్ త్రైమాసిక ఫలితాలు సైతం నేటి లాభాలకు దోహదం చేశాయి.

## నినాదం మార్కెట్

### మెట్రోలో ప్రయాణించిన

# ఉబర్ సీఈఓ..

### అద్భుతం అంటూ ప్రశంసలు



ఉబర్ సీఈఓ దారా ఖోస్రోషాహి ఇటీవల భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో ప్రయాణం అద్భుతంగా ఉందంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ అవుతోంది.

మోదీ జాకెట్ ధరించి.. ఒక సాధారణ ప్రయాణికుడిలా ఖోస్రోషాహి మెట్రోలో ప్రయాణించారు. 'లక్షలాది మంది ప్రజలు తమ రోజువారీ విధులకు వెళ్లేందుకు ఈ మెట్రోను ఉపయోగిస్తున్నారు' అని ఆయన అన్నారు. ఉబర్ యాప్ ద్వారా మెట్రో టికెట్ బుక్ చేసుకుని తన ప్రయాణాన్ని పూర్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రయాణం ఎంతో సాఫీగా, సమర్థవంతంగా సాగిందన్నారు. సాధారణ ప్రజలకు ఇది అందుబాటు ధరలో ఉందని, నమ్మదగినదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉబర్ కేవలం కార్ రైడ్‌లకే పరిమితం కాదన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటో, బస్సులు, మెట్రో వ్యవస్థలతో సహా అన్ని రవాణా మార్గాలను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకురావడమే తమ కంపెనీ లక్ష్యమన్నారు. భారత్‌లోని ప్రజా రవాణా వ్యవస్థలతో ఉబర్ తన భాగస్వామ్యాన్ని పెంచుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా తమ యాప్ ద్వారా కోటికి పైగా మెట్రో రైడ్‌లు బుక్ అయ్యాయన్నారు.

## జియో ప్లాట్‌ఫామ్స్ ఎండీగా ఆకాశ్ అంబానీ

దిల్లీ: రిలయన్స్‌కు చెందిన డిజిటల్ సేవల సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ నియమితులయ్యారు. ఏప్రిల్ 9 నుంచి ఈ నియామకం అమల్లోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్ల కాలం పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారని మే 7న సమర్పించిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్‌లో ఐపీఓకు సంబంధించి ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది.

జియో ప్లాట్‌ఫామ్ టెలికాం విభాగమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ బోర్డులో 2014 అక్టోబర్ నుంచి ఆకాశ్ అంబానీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022 జూన్‌లో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన నేతృత్వంలో జియో 2016లోనే కేవలం ఆరు నెలల వ్యవధిలో 10 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. 2026 ఆర్థిక సంవత్సరానికి రూ.30వేల కోట్ల నికర లాభాన్ని రూ.1.46 లక్షల కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

## నవగ్రహ సహిత పంచముఖి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 14 (నినాదం):** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మహాదేవపురం డివిజన్ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఇటీవల నూతనంగా ప్రతిష్ఠించబడిన శ్రీ నవగ్రహ సహిత పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకుని దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఆ పంచముఖి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద్ దుగ్యాల, రవీందర్ రెడ్డి, దిలీప్ కుమార్, సింహాచలం, వెంకట్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాధాకృష్ణ సత్యనారాయణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విశాల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 14 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఓటర్ల నమోదు, కొత్త ఓటర్ల చేర్పు, ఓటర్ల జాబితాలోని తప్పుల సవరణ, పేరు--చిరునామా మార్పులు, అనవసరంగా ఓటర్ల తొలగింపులు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. (సర్) ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కొలన్ హన్మంత్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలాధారమని, ప్రతి పౌరుడు తన ఓటు వివరాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, సందేహాలను సవివరంగా నమోదు చేసి, సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం



**వెల్దుర్తి, మే14 (నినాదం):** వెల్దుర్తి మండల కేంద్రంలో మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మొత్తం రూ. 5,36,000 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి పంపిణీ చేశారు అని వెల్దుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి తెలిపారు అనంతరం వెల్దుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాసేవలో ముందుంటామని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని సామాజిక ప్రజలదని పేద ప్రజలను ప్రతి ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు గాని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మండలంలో ఉన్న గ్రామాలలో ప్రజలకు అందరికీ వర్తింపజేసేలాగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తామని, మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలిపించు కుంటామని, పార్టీ దృష్టి ఒక్కరి పై కాకుండా దృష్టి అందరి వైపు ఉంటదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి అన్నారు. అదే విధంగా, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సహాయం అందిస్తోందన్నారు. అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు, పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వెంటవెంటనే అన్లోడ్ చేసుకోవాలి

**అడిషనల్ కలెక్టర్ పాండు**

**రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీచేసిన అడిషనల్ కలెక్టర్**

**ధాన్యం బస్తాల అన్లోడ్, మిల్లింగ్ ప్రక్రియల పరిశీలన**





**సంగారెడ్డి బ్యూరో, మే 14 (నినాదం):** జోగిపేటలోని రామకృష్ణ రైస్ మిల్లు, , పుల్కల్ మండలం కోడూరు లోని ఎస్ బి ఎం రైస్ మిల్లును అడిషనల్ కలెక్టర్ పాండు గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని అన్లోడ్ చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లుల వద్ద ఏమైనా తరుగు తీస్తున్నారా అని ఆరా తీశారు. ఎక్కువగా ఏ రకం ధాన్యం వస్తోందని వివరాలు సేకరించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట అన్లోడ్ చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే అకాల వర్షాల వల్ల తడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అవసరమైతే ఎక్కువ సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వ చేసేందుకు సమీపంలోని రైతు వేదికలను వినియోగించుకోవాలని తెలిపారు. మిల్లుల వద్ద ధాన్యం బస్తాలను అన్లోడ్ చేసుకునే విషయంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**డీవీఎంసీ సమావేశంలో అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, మే 14( నినాదం):** అల్వాల్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్యాంప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించిన డీవీఎంసీ సమావేశంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పలు కీలక అంశాలపై అధికారులను ప్రశ్నిస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత డీవీఎంసీ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను మినిట్స్‌లో పొందుపరచక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్వాల్‌కు చెందిన పద్మిని అజిత్ సాయి కేసును రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని గత సమావేశంలో ప్రస్తావించినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం, చర్యలు తీసుకోకపోవడం దురదృష్ట కరమన్నారు. ఒక ఎస్సీ మహిళకు న్యాయం చేయలేకపోతున్నారని పోలీసు, రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ కొంతమంది వ్యక్తులు పునరావృతంగా కేసులు నమోదు చేస్తున్నారని, అల్వాల్, మల్కాజ్‌గిరి, నేరేడ్మెట్, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇలాంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. దీనిపై సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. డీవీఎంసీ మినిట్స్‌లో పొందుపరిచిన అంశాలపైనా సరైన చర్యలు తీసుకోకపోవడంతో సమావేశాలకు అవుట్‌కమ్ లేకుండాపోతుందని పేర్కొన్నారు. అల్వాల్ మండలంలోని సర్వే నంబర్లు 582, 583లో ఉన్న యూఎల్‌సీ భూమిలో నివసిస్తున్న వడ్డెర కులస్తులు, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు నోటీసులు జారీ చేయడంపై రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. సివిల్ రైట్స్ డే నిర్వహిస్తున్నప్పటికీ, మినిట్స్‌ను సరైన సమయానికి ఇవ్వడం లేదని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. వెంకటాపురం డివిజన్‌లోని యాదమ్మ నగర్‌లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, అక్కడి ప్రజల కోసం బల్క్ మీటర్ కేటాయించాలని ఎన్నిసార్లు కోరినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ నగర్, ఇంద్రనగర్ వంటి బస్తీలలో బెల్ట్ షాపులను తొలగించాలని పలుమార్లు సూచించినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. కొన్ని ప్రాంతాల్లో గంజాయి సేవించే వ్యక్తులు స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారిపై కూడా కఠిన చర్యలు చర్యలు తీసుకోవాలన్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో హేమంత్ పటేల్‌పై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు విషయంలో పోలీసు అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ఎమ్మెల్యే కోరారు. బహిరంగ ప్రదేశంలో తెలియని వ్యక్తుల మధ్య జరిగిన గొడవలపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయడం సుప్రీంకోర్టు 31= ఆదేశాల ప్రకారం చెల్లదని, దీనిపై పునఃసమీక్ష చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యాంప్రకాశ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్, డీవీఎంసీ సభ్యులు బిట్ల వెంకటేశ్వర్లు, శరణగిరి, రాములు, అశోక్ కుమార్, ధనరాజ్ నాయక్, ఏఎస్డబ్ల్యూఓ గోపీచంద్, ఏసీపీ బాల గంగిరెడ్డి (కుత్బుల్లాపూర్), ఏసీపీ యాదగిరి రెడ్డి (మల్కాజ్‌గిరి), ఏసీబీ గోపాలకృష్ణమూర్తి (బేగంపేట్), అడిషనల్ డీసీపీ సుదర్శన్ (కూకట్పల్లి), ఎమ్మార్వోలు, ఎస్‌హెచ్‌వోలు, రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తారా ప్రభుత్వ కళాశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు

**ఉచిత వైద్య, డెంటల్ శిబిరాలు**

**పొగాకు వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు**




**సంగారెడ్డి బ్యూరో , మే 14 ( నినాదం):** ప్రజా పాలన -- ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల నాలుగవ రోజు వివిధ అవగాహన, ఆరోగ్య మరియు విద్యా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ తెలిపారు. విద్యా వారోత్సవాల సందర్భంగా పేరెంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో పేరెంట్స్ -- స్టూడెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. ప్రవీణ మాట్లాడుతూ కళాశాలలో నాలుగు ఏఐడీపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరితే డిగ్రీ పూర్తయ్యే లోపే మెరుగైన ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు కళాశాల తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యా వారోత్సవాల సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఎమ్మెన్నార్ డెంటల్ కళాశాల మరియు ప్రశాంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో ఉచిత డెంటల్ మరియు వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ పి. వసంత్ మాట్లాడుతూ పొగాకు వినియోగం క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుందని హెచ్చరించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకర జీవనశైలి అలవాటు చేసుకోవాలని, మద్యపానం, మత్తు పదార్థాలు మరియు ప్రమాదకర పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణ ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. గాయత్రి, డాక్టర్ పి. వసంత్ ఆధ్వర్యంలోని ఎమ్మెన్నార్ వైద్య బృందం, వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ వల్లి సౌభాగ్యం, పేరెంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సుజాత, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటితో నెరవేరిన పేదల కల

**• ఎమ్మెల్యే కాలె యాదయ్య**



**వికారాబాద్, మే 13(నినాదం):** పేదల స్వంత ఇంటి కల ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంతో తిరుతోందని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం ఎల్ల కొండలో గామని బచ్చమ్మ కు చెందిన ఇందిరమ్మ ఇంటిని ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారభించారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలను సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వంత ఇళ్ళు లేక భాధపడుతున్న వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వరంగా మారిందని అన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతున్నదని అన్నారు. ఇళ్ళు మంజూరైన వారందరు త్వరగతిన నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుగారి వెంకట్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ సభ్యులు పెంటల రవి, జోగు పర్మయ్య, మాజీ ఉపసర్పంచ్ మానసప్రకాష్, నాయకులు విజేయందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ చదువు.. ఊరంతా వెలుగు




**దుబ్బాక మే14(నినాదం):** దుబ్బాకలో ఉల్లాస్ అక్షరాస్యత శిక్షణా కార్యక్రమం దుబ్బాక పట్టణ మున్సిపల్ కార్యాలయంలో "ఉల్లాస్" (సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసంపై అవగాహన) అక్షరాస్యత కార్యక్రమానికి సంబంధించిన ఎస్ ఎల్ పి ఓ బి ఎస్ ఆర్పీలకు ఒక్కరోజు శిక్షణా తరగతులను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీతా రవీందర్ ప్రారంభించారు. మహిళల్లో అక్షరాస్యత పెంపొందించి, నిరక్షరాస్యులను చదువుతో సాధికారులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 15 సంవత్సరాలు పైబడిన చదువు అవకాశం లభించని మహిళలందరినీ అక్షరాస్యులుగా మార్చేందుకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాల్లో నిరక్షరాస్యులను గుర్తించి వారికి స్వచ్ఛందంగా చదువు చెప్పేందుకు ూాఖీ, ూదీూ, ూాలకు శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ప్రతి ూా, ూదీ కనీసం 10 మంది నిరక్షరాస్యులకు చదువు బోధించాలని సూచించారు. "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం ద్వారా ప్రతి మహిళ చదువుతో ముందుకు రావాలని, సమాజంలో ఒక్క మహిళ కూడా నిరక్షరాస్యురాలిగా మిగలకూడదని ఆకాంక్షించారు. ఇంటి మహిళ అక్షరాస్యురాలైతే కుటుంబం మొత్తం విద్యావంతమవుతుందని, పిల్లల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ పథకం కేవలం అక్షరాస్యత కార్యక్రమం మాత్రమే కాకుండా మహిళల సాధికారతకు దారితీసే ఒక సామాజిక ఉద్యమమని తెలిపారు. చదవడం, రాయడం నేర్చుకోవడం ద్వారా మహిళలు ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని జీవనోపాధి అవకాశాలను మెరుగుపర్చుకోగలరన్నారు. చదివే ప్రతి పదం, లెక్కించే ప్రతి సంఖ్య వారి భవిష్యత్తును వెలుగొందిస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ ఉల్లాస్ పథకంలో తొలి దశగా మహిళా సంఘాల్లో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా చేయడం, రెండో దశలో మధ్యలో చదువు మానేసిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్ ద్వారా నేరుగా పదో తరగతి నుంచి, అవసరమైతే ఓపెన్ డిగ్రీ వరకు చదివించడమే లక్ష్యమని వివరించారు. అలాగే వయోజన మహిళలకు చదవడం, రాయడం నేర్పించడమే కాకుండా, వారికి స్కిల్ డెవలప్‌మెంట్, టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దెయ్యం టిఎంసి హన్మంత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అనిల్ రెడ్డి, రేణుక, జ్యోతి సి ఓ లు, సెల్ఫీ బివో ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి సర్కారు బడిలో విద్యా సంబరం

**ప్రైవేటు వదిలి ప్రభుత్వ బడి బాట పట్టిన విద్యార్థులు**




**కొమురవెల్లి మే 14 (నినాదం) :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యా ప్రమాణాలను చూసి ప్రభావితమైన ఏడుగురు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ బడిలో చేరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రైవేటు కంటే ప్రభుత్వ బడే మిన్న అని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు లభించే ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, పౌష్టికాహారం మరియు నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధన గురించి వివరించారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా నేడు ప్రభుత్వ బడులు ఎదుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.

**విద్యార్థినులకు 'మై పీపుల్ మై వరల్డ్' చేయూత**

గ్రామ పూర్వ విద్యార్థుల సంఘం 'మై పీపుల్ మై వరల్డ్' ప్రతినిధి శ్రీ జంపాల పర్శరాములు తన ఉదారతను చాటుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన ఐదుగురు విద్యార్థినులకు నగదు పురస్కారం: ఒక్కొక్కరికి రూ. 2000/- నగదు అందజేశారు. ఘన సన్మానం: శాలువాతో వారిని సన్మానించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ తరపున ఎస్.ఓ రంగనాథ్ పాల్గొని ప్రభుత్వ విద్యా విధానంపై దిశానిర్దేశం చేశారు. అలాగే సర్పంచ్ పద్మ ఏ ఏ పి సి చేర్‌పర్సన్ రజిత ఉపసర్పంచ్ పోతూగంటి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధే దేశాభివృద్ధి

**కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, మే 14 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే 25వ తేదీ నుంచి నిర్వహించనున్న మహిళా వారోత్సవాల సందర్భంగా, మహిళల హక్కులు, సంక్షేమం, సాధికారతపై అవగాహన కల్పించే లక్ష్యంతో మహిళా వార్షికోత్సవ అవగాహన సదస్సు కార్యక్రమం 292 డివిజన్, సాయిబాబా నగర్ మెడ్చల్--మల్కాజ్గిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజానికి వెన్నెముకలని, మహిళల అభివృద్ధి లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. మహిళలకు ఆర్థిక, సామాజిక, విద్యాపరమైన స్వావలంబన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు రాజకీయ పార్టీలు కూడా తీసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. మహిళల సంక్షేమం, హక్కుల పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మహిళలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత ముందుకు రావాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరాల పంపిణీ నిర్వహించరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు



**అల్వాల్, మే 14( నినాదం):** శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీలు దేవాదాయ శాఖ పరిశీలకులు కే. మోహన్ రెడ్డి పర్యవేక్షణ లో విప్పి లెక్కించగా మూడున్నర నెలలకు గాను రూ. 3,43,920/- ల ఆదాయం రావడం జరిగినది, ఇట్టి హుండీల లెక్కింపు నందు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్ గోపాల్ సైచర్, కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకట్ రాం రెడ్డి, బి.వి. రామచందర్ రావు, వెంకటేష్ గౌడ్, శారద, విజయ లక్ష్మి, సుమతి రెడ్డి, రవి కుమార్, స్థానిక భక్తులు శివరామకృష్ణ, నిర్మల, శ్రీవాణి, సావిత్రి, సునీత, రాధ, నాగేశ్వర రావు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులను కులం పేరుతో దూషించి దాడికి ప్రయత్నించడం అమానుషం

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**




**దుబ్బాక మే14. (నినాదం):** ఆధునిక సమాజంలోనూ దళితులపై కుల వివక్ష, దాడి ప్రయత్నాలు కొనసాగడం బాధాకరమని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట్-భూంపల్లి మండలం పోతారెడ్డి గ్రామంలో దళితులను కులం పేరుతో దూషించి దాడికి ప్రయత్నించిన ఘటనపై గురువారం ఆయన బాధితులను, గ్రామస్తులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన దళితులైన యాదగిరి, బాలరాజ్, కుమ్మరి సత్తయ్యలు నస్కల్ పాత రోడ్డులో ఎడ్లబండ్లపై ఇసుక తీసుకెళుతున్న సమయంలో గ్రామానికి చెందిన బండి మురళి గౌడ్, నర్సా గౌడ్ అడ్డుకొని "ఈ రోడ్డులో మీ ఎడ్లబండ్లు వెళ్లకూడదు" అంటూ కులం పేరుతో అసభ్యకరంగా దూషించి దాడికి ప్రయత్నించారని తెలిపారు. దేశం అభివృద్ధి దిశగా పయనిస్తున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ దళితులపై అంటరానితనం, కుల వివక్ష, అణచివేత ఘటనలు కొనసాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దళితులను కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాలను తహసీల్దార్, ఎస్సైలు సమర్ధవంతంగా నిర్వహించి ప్రజల్లో కుల వివక్ష నిర్మూలన, ఎస్సీ-ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాయ్ సంజు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్, గ్రామ నాయకులు చంద్రసాగర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం

**జెడి శ్రీమతి ఉషారాణి**



**జవహర్‌నగర్, మే 14 (నినాదం):** విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగాలని జెడి ఏ. ఉషారాణి పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల కార్యక్రమం గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట, పేరెంటు టీచర్ మీటింగ్ ( పిటిఎం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా జెడి ఏ. ఉషారాణి గురువారం జవహర్ నగర్ ను సందర్శించారు. ఎంపీపీఎస్ జవహర్ నగర్ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం పిఎం శ్రీ జెడ్పి హెచ్ ఎస్ జవహర్ నగర్ పాఠశాలను సందర్శించి సమ్మర్ క్యాంప్ లో పాల్గొంటున్న విద్యార్థులు, ఎస్ ఎస్ సి ఫెయిల్ స్టూడెంట్స్ కి నిర్వహిస్తున్న రెమిడియల్ తరగతుల విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను వారి అభ్యసన నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్రా ఎంఈఓ నరసింహులు, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అజముద్దీన్, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు నరేందర్, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

**అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు..**

**రామన్నపేట క్లస్టర్ ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి, మే14 (నినాదం) :** పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నుంచి.. ఆడబిడ్డల ఉచిత ప్రయాణం వరకు ప్రతి హామీని నెరవేరుస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం కార్పొరేషన్ 1, 59, 60 డివిజన్ల ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించి మాట్లాడారు.

**అర్హతే ప్రామాణికం.. అండగా ప్రభుత్వం**

ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుని మూడవ ఏట అడుగుపెట్టిన సందర్భంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని, తమ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. కేవలం మంజూరు చేయడమే కాకుండా, ప్రతి సోమవారం పనుల పురోగతిని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం 'భూభారతి' చట్టం ద్వారా ధరణి కష్టాలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు.

**సమస్యలకు పరిష్కార వేదిక - ప్రజా దర్బార్**

నియోజకవర్గ వ్యాప్తంగా 14 క్లస్టర్లుగా విభజించి ఈ కార్యక్ర మాలు చేపడుతున్నామని, ఇది 13వ క్లస్టర్ అని మంత్రి తెలి పారు. చిన్న చిన్న సమస్యలను వేదికపైనే పరిష్కరించేలా అధికా రులను ఆదేశించడమే కాకుండా వారం రోజుల్లో పరిష్కరించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మూడు నెలల లోపు ప్రతి న్యాయమైన అర్జీని పరిష్కరించి తీరుతామని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం పరిపాలనకు సంబంధించి ప్రతి శాఖను విశ్లేషించి, ప్రజలకు మేలు చేయడమే ఈ 99 రోజుల కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

**అభివృద్ధి చూపించి మళ్లీ ఓట్లు అడుగుతా..**

రెండు ఏళ్ల క్రితం ఈ డివిజన్లలో రోడ్లు, కరెంటు, తాగునీటి పరిస్థితి ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ప్రజలే ఆలోచించాలని మంత్రి అన్నారు. ఇంకా కొన్ని రోడ్లు వేయాల్సి ఉందని, ఆ పనులు కూడా పూర్తి చేశాకే మళ్లీ ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతానని ఆయన స్పష్టం చేశారు. మాటలు చెప్పడం కాదు.. పని చేసి చూపించడమే తన నైజమని ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలపై మాట్లాడుతూ.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీతో పాటు ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు పేద ఇంటి గుమ్మానికి చేరుతున్నాయని మంత్రి తెలిపారు. విద్యార్థుల కోసం డైట్ చార్జీలను 40 శాతం, ఆడపిల్లల కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లు మంజూరు చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు అర్హులైన వితంతువులు, వయోవృద్ధుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ, అడిషనల్ డీసీపీ రామానుజం, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ అధికారు లు, ఆయా డివిజన్ల మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీరు ప్రతి గ్రామానికి అందాలి

**కెరమెరిలో పంప్‌హౌస్‌ల తనిఖీ చేసిన కలెక్టర్ హరిత**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 14(నినాదం) :** జిల్లాలో వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధ జలాన్ని నిరంతరం సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. గురువారం కెరమెరి మండలం లోని ధనోరా గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ పంప్‌హౌస్‌ను ఆమె పరిశీలించారు. పంప్‌హౌస్ నుంచి ఎన్ని మండలాలకు తాగునీరు సరఫరా అవుతోందని, గ్రామాలకు నీటి పంపింగ్ ఎలా జరుగుతోందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మోటార్లు, పైప్‌లైన్లలో లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేప ట్టాలని సూచించారు. వేసవి దృష్ట్యా ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీరు అందేలా అధికా రులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం కెరమెరి మండలంలోని కొఠారి కోలం గూడ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.ఎన్. ప్రకాశ్‌రావుతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకు న్నారు. గ్రామానికి 110 ఇళ్లు మంజూరు కాగా, 108 ఇళ్ల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అందులో 7 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. 86 ఇళ్లుస్లాబ్ దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలని సూచిం చారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతిరోజూ పనులను పర్యవేక్షించి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**దేశంలో ఎక్కడా లేనంతగా ధాన్యం తెలంగాణలో పండింది**

**ఈనెల 25వ తారీకు లోపల కొనుగోలు పూర్తి చేస్తాం**

**శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి, మే14 (నినాదం):** ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ లోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 67% దాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ రబీలో దాన్యం ఎక్కువగా పండిన దృష్ట్యా అంతే కాక ధాన్యం ఒకేసారి మార్కెట్ కు రావడం వల్ల లారీలు, హమాలీ తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అంతేకాక యాసంగి సీజన్లో గాలి దుమారం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల రైతులు ఇబ్బంది పడేందుకు అవకాశం ఉందని అన్నారు. గత సీజన్లో కొన్న దాన్యం గోదాములలో ఉండటం వల్ల ప్రస్తుత ధాన్యా న్ని నిలువ ఉంచుకునేందుకు స్థల భావం వల్ల మిల్లర్లకు ఇబ్బందిగా ఉందని, అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా మిల్లర్లు కూడా రైతులను కాపాడాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని, మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకో వడం వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలను వేగవంతం చేసే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చించి యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో అత్యధిక వరి ధాన్యం పండించడం రికార్డు అని తెలిపారు .దేశంలో తెలంగాణ వరి ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. 65 లక్షల ఎకరాలలో వరి విస్తీర్ణం ఉండ గా, 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యాసంగిలో దిగుబడి వచ్చినట్లు తెలిపారు. దాన్యం సేకరణలో రాష్ట్ర వ్యాప్తంగా 1800 మిల్లులు పాల్గొంటున్నాయని ,8575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 32 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 4800 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, రాష్ట్రంలో 11500 వాహనాలు ధాన్యం కొనుగోలుకు వినియోగిస్తు న్నామని చెప్పారు. రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ మంత్రి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఒక సమయాన్ని నిర్దేశించుకుని ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, ధాన్యం సేకరణలో సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయం మనసార న్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొంటున్నదని తెలిపారు. ఈ నెల 25 లోగా ధాన్యం సేకరణ అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ,దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, శంకర్ నాయక్నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్,రీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,నల్గొండ నగర కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, రైతు కమిషన్ సభ్యులు,మూడు జిల్లాల ఎస్పిలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,మున్సిపల్ చైర్మన్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# కేంద్రీయ విద్యాలయంపై ఎందుకంత చిన్నచూపు

**విద్యార్థుల భవిష్యత్తు అంటే నీకెందుకంత చులకన ?**

**ఎమ్మెల్యే పై భోగశ్రావణి సంచలన వ్యాఖ్యలు**




**జగిత్యాల ప్రతినిధి, మే14 (నినాదం) :** డబ్బు మదమెక్కి కొట్టుకుంటున్నావ్ అని డబ్బు సంపాదన కోసమే రాజకీయాల్లోకి వచ్చావని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై రాష్ట్ర బిజెపి నాయకురాలు భోగ శ్రావణి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించకపోగా విద్యార్థుల భవిష్యత్తుపై చులకనగా మాట్లాడతావని నువ్వు అసలు ఎమ్మెల్యేవేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయం జగిత్యాలకు కేటాయించి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు స్థలం కేటాయించకుండా కేంద్రీయ విద్యాలయాన్ని చులకన చేసి మాట్లాడుతూ జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సెంట్రల్ సిలబస్తో విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాల విద్య బోధనకు ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయాన్ని తమకు అనుకూలమైన ప్రదేశంలో తమ భూములు ఉన్న చోట కేటాయిస్తామని ఎమ్మెల్యే ఎప్పటినుంచో కుటీలో యత్నం చేస్తున్నారన్నారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి ఆధ్వర్యంలో ఈ నెల 18న జగిత్యాల చౌరస్తాలో ధర్మదీక్ష ఉంటుందని అన్నారు. ధర్మదీక్ష అనగానే ఎమ్మెల్యేకు లాగులు తడిసిపోతున్నాయని స్థలం కేటాయించకుండా ఆస్తుల ముచ్చట మాట్లాడుతున్నారని అన్నారు. ఆస్తులు సంపాదించుకోవడం కోసమే రాజకీయాలకు వచ్చావని జగిత్యాల నియోజకవర్గం ప్రజలకు తెలిసిపోయింది అన్నారు. ఎమ్మెల్యే పదవి ఉందని అహంకారపూరితమైన మాటలు మాట్లాడుతున్నావని ఎమ్మెల్యే పై మండిపడ్డారు. చిన్న పెద్ద గౌరవం లేకుండా మహిళల పట్ల కూడా అసభ్యంగా వ్యవహరించిన నువ్వు డాక్టరు అని చెప్పుకోవడానికి సిగ్గుచేటు అన్నారు. జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు మహిళ లీడర్లను రాజకీయంగా తొక్కి వేసే క్రమంలో అనేక నీచపు ఎత్తుగడలు వేసి ఫెయిల్ అయిన ఇంకా బుద్ధి రాలేదు అన్నారు. ఏదో ఒక రోజు కచ్చితంగా జగిత్యాల నియోజకవర్గం ప్రజలు నీకు బుద్ధి చెప్తారని ఆరోజు నీకు రాజకీయ సినిమా ఏంటో చూపిస్తామన్నారు. నియోజకవర్గంలో బతకాలంటేనే కష్టంగా మారే రోజులు ముందున్నాయి అన్నారు. రాజకీయాల్లోకి రాకముందు నీ ఆస్తుల విలువేంటో రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత 15 ఏళ్లలో నీ ఆస్తులు ఎన్నింతలు పెరిగాయో తాసిల్ చౌరస్తాకు వస్తే రూపాయితో సహా వివరిస్తామన్నారు. కోట్ల రూపాయలు పెట్టి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తి కాకముందే గోడలు పలుకులు చూపుతున్నాయని ఇతర నిర్మాణాలు కూడా నాణ్యత లోపంతో నాలుగు రోజులు కూడా నిలవడం కష్టమేనని ఇవన్నీ నీ ఎమ్మెల్యే పదవి పోయిన తర్వాత నిన్ను వెంటాడే శాపాలని అన్నారు. ఎంపీ అరవింద్ ధర్మపురి కంటే ఆస్తులు నీకు ఎక్కువగా ఉంటే నీ దగ్గర పెట్టుకోవాలని అవి ప్రజలకు పంచే రోజులు వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నియోజకవర్గానికి నువ్వు ఎన్ని నిధులు తెచ్చావో కేంద్ర ప్రభుత్వం నుంచి జగిత్యాల నియోజకవర్గం ఎన్ని నిధులు వచ్చాయో తాసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు లెక్కలు తేల్చుకుందాం రా అని భోగ శ్రావణి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు సవాల్ విశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించకపోతే నీ సంగతి ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు ఈ సమావేశంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

N NADAM CINEMA

## విరోష్ జోడీ.. యాడ్‌కు విశేష స్పందన



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. అభిమానులు ప్రేమగా 'విరోష్' అని పిలుచుకునే ఈ జంట తాజాగా కలిసి చేసిన ఎయిర్‌బీఎన్‌బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రికార్డు స్థాయిలో స్పందన అందుకుంటోంది. ఈ యాడ్ పోస్టుకు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లైక్స్ సాధించిన యాడ్ పోస్టుల్లో ఇది రెండో స్థానంలో నిలిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. మొదటి స్థానంలో కూడా విజయ్-రష్మిక జంటే ఉండటం అభిమానులను మరింత ఆనందం కలిగిస్తుంది. గతంలో ఈ జంట కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ సోషల్ మీడియాలో భారీ రికార్డులు సృష్టించింది. ఆ యాడ్ పోస్టుకు 11.5 మిలియన్లకు పైగా లైక్స్ రావడంతో పాటు 100 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కాయి. అప్పట్లో అది సోషల్ మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టులతో పోలిస్తే.. విజయ్-రష్మిక యాడ్స్‌కు ఎక్కువ రెస్పాన్స్ రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థాయి స్పందన రావడానికి ప్రధాన కారణం వీరిద్దరికీ ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ అని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## పెద్ది క్రేజ్ పెంచేలా ప్రమోషన్స్


**ముంబైలో ఒకటి..భోపాల్‌లో మరో ఈవెంట్**




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను అమాంతం పెంచగా.. ఇప్పుడు మేకర్స్ ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు. 'పెద్ది' కోసం భారీ స్థాయిలో జాతీయ ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ఎ÷-లాన్ చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ లాంచ్‌ను కేవలం సినిమా ఈవెంట్‌గా కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రచార కార్యక్రమంగా మలచాలని చిత్రబృందం భావిస్తోంది. జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక ట్రైలర్ లాంచ్‌తో ప్రమోషన్స్ ఆగిపోవడం లేదు. సినిమా కథలోని భారతీయ మూలాలను సెలబ్రేట్ చేసేలా మేకర్స్ మే 23న భోపాల్‌లో ప్రత్యేక సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. 'హార్ట్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన భోపాల్‌లో ఈ వేడుకను అత్యంత వైభవంగా ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ప్రధాన ఆకర్షణగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంగీతం అందిస్తున్న రెహమాన్ స్వయంగా వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు.

## కురుప్పు విడుదలకు ముందే ఇబ్బందులు


**చివరి నిముషంలో షోలు రద్దు**




తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జె బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, షోలు క్యాన్సిల్ అయ్యాయి.

## మైసా కోసం రష్మిక ప్రత్యేక ట్రైనింగ్



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at RAHNUMA-E-DECCAN PRESS, H.No.12-2-837/A/3, Asifnagar, Hyderabad., Telangana-500028 Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787